JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY
తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY
తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY
తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 297 ఆదివారం, నవంబర్ 15 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

సన్న బియ్యం ముసుగులో దొడ్డు బియ్యం దందా!

రూ.500 బోనస్ ధాన్యం పక్కదారి.. బడా మిల్లర్లకు అధికారుల అండ?



కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:
రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సేకరించిన సన్న ధాన్యం కరీంనగర్ జిల్లాలో పక్కదారి పడుతోందని సామాజిక కార్యకర్త మల్లికార్జున్ ఆరోపించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్‌కు అప్పగించాల్సిన సన్న బియ్యాన్ని కొందరు బడా రైస్ మిల్లర్లు బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.3,500 వరకు విక్రయించి, వాటి స్థానంలో నాసిరకం దొడ్డు బియ్యాన్ని 'ఏ-గ్రేడ్' పేరుతో ఎఫ్‌సీఐకి సరఫరా చేస్తున్నారని ఆయన విమర్శించారు.

రికార్డుల్లో సన్న బియ్యం.. గోదాముల్లో దొడ్డు బియ్యం!
మిల్లర్లు సన్న ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి, ప్రభుత్వానికి సన్న బియ్యం అప్పగించినట్లు రికార్డుల్లో తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మల్లికార్జున్ ఆరోపించారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన డీడీలు, ఇతర ప్రక్రియలను పక్కనపెట్టి అధికారుల అండతో అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్న మిల్లర్లపైనే చర్యలా?
జిల్లాలో పలువురు బడా మిల్లర్లు ఈ అక్రమాల్లో భాగస్వాములుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ, అధికారులు కేవలం కొందరు చిన్న మిల్లర్లపైనే సీఐడీ కేసులు నమోదు చేసి, అసలైన బాధ్యులను తప్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

పూర్తిస్థాయి సీఐడీ విచారణ జరపాలి
ప్రభుత్వ ఖజానాకు బోనస్ రూపంలో జరిగిన నష్టాన్ని అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల నుంచే పూర్తిగా రికవరీ చేయాలని మల్లికార్జున్ డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల రికార్డులు, ధాన్యం నిల్వలు, బియ్యం సరఫరా వివరాలను నిష్పక్షపాతంగా తనిఖీ చేయాలని కోరారు. కేవలం నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టకుండా పూర్తిస్థాయి సీఐడీ విచారణ చేపట్టి, ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేవరకుతమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు

హైదరాబాద్‌లో నిషేధిత ఇ-సిగరెట్ల దందా గుట్టురట్టు



హైదరాబాద్, నవంబరు 14:
నగరంలో నిషేధిత ఇ-సిగరెట్ల అక్రమ వ్యాపారం గుట్టును గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. గుడిమల్కాపూర్, మాదాపూర్ ప్రాంతాలను కేంద్రంగా చేసు కుని సాగుతున్న ఈ అక్రమ దందాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నానాల్ నగర్‌లోని ఒలివ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న 'స్మోక్ వాల్ట్' షాపుపై గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల వ్యాపారం ముసుగులో నిషేధిత ఇ-సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అబ్దుల్లా అర్షద్‌తో పాటు మరో ఐదుగురు వర్కర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్‌లో ఉంటున్న తన స్నేహితుడు షరీఫ్ సహకారంతో బల్క్ పరిమాణంలో ఇ-సిగరెట్లను నగరానికి తెప్పించి, ఇక్కడి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుడిమల్కాపూర్‌తో పాటు మాదాపూర్ ప్రాంతాల్లోనూ ఈ అక్రమ వ్యాపారాన్ని విస్తరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. దాడుల సందర్భంగా నిందితుల వద్ద నుంచి సుమారు రూ.7,06,800 విలువైన వివిధ రకాల నిషేధిత ఇ-సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 1,000 ూజదీ పేపర్లు, ఏడు మొబైల్ ఫోన్లు, అక్రమ సరఫరాకు ఉపయోగిస్తున్న సుజుకి యాక్సెస్ 125 స్కూటర్ (ు+-08=ూ+-9032), రెండు పేటీఎం స్వైపింగ్ మెషిన్లను సీజ్ చేశారు. విదేశాల నుంచి ఇ-సిగరెట్లను బల్క్‌గా తెప్పించి నగరంలో విక్రయిస్తున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో దీచీూ 223,ూజుజ యాక్ట్-2019 కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడికి సహకచి ఇ-సిగరెట్లను సరఫరా చేస్తున్న షరీఫ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

మాయమైన బోధనా పరికరాలు... మూతపడిన పాఠశాల.. బాధ్యులెవరు..?

- పాఠశాలకు తాళం.. కార్యాలయంలో లెక్క తప్పిన సామగ్రి..!
- విద్యా శాఖలో వరుస వివాదాలు.. విచారణపై అందరి చూపు..!



(సిరిసిల్ల /చందుర్తి, ప్రత్యేక ప్రతినిధి)
చందుర్తి మండల విద్యా శాఖలో ఒకదాని తరువాత ఒకటిగా వివాదాలు బయటపడుతున్నాయి. మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వ సామగ్రి కనిపించకుండా పోవడం, పాఠశాలల నిర్వహణలో తలెత్తిన అయోమయం, ఉపాధ్యాయుల విశ్రాంతి నమోదులో నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలు ఇప్పుడు చర్చకు దారితీశాయి. గణన యంత్రాల మాయంపై జిల్లా విద్యా శాఖ విచారణకు ఆదేశించడంతో, ఇప్పటివరకు లోపలే ఉన్న మరిన్ని అంశాలు బయటకు వస్తున్నాయని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి.

ప్రభుత్వ గణన యంత్రం ఇంటికి.. దూరదర్శన్ యంత్రాలపై మౌనం..!
మండల వనరుల కేంద్రానికి చెందిన ప్రభుత్వ గణన యంత్రాన్ని మండల విద్యా అధికారి తన ఇంటికి తీసుకెళ్లి సొంత పనులకు వాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే కేంద్రంలో ఉన్న దూరదర్శన్ యంత్రాలు కనిపించకుండా పోయినా అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. సామగ్రి ఎక్కడికి పోయింది, దానికి ఎవరు బాధ్యులు అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం రాలేదని వారు చెబుతున్నారు.

పదవ తరగతి పరీక్ష విధుల్లో నిబంధనలు పాటించారా..?
సదరు అధికారి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాఠశాలలో పదవ తరగతి పరీక్షల విధులు, వాటికి సంబంధించిన సంపాదిత విశ్రాంతి నమోదులోనూ వివాదం ఉందని తెలుస్తోంది. నిబంధనల ప్రకారం అనుభవం ఎక్కువ ఉన్న ఉపాధ్యాయుడికి ఇవ్వాల్సిన విధులు, విశ్రాంతి నమోదును అనుభవం తక్కువ ఉన్న ఉపాధ్యాయుడికి అనుకూలంగా మార్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ప్రధానోపాధ్యాయుడు, ఆ ఉపాధ్యాయుడి మధ్య అవగాహన కుదిరిందన్న ప్రచారం కూడా ఉపాధ్యాయ వర్గాల్లో సాగుతోంది. అయితే దీనిపై అధికారిక స్పష్టత రావాల్సి ఉందని వారు కోరుతున్నారు.

గొల్లవాడ పాఠశాల విభజన.. చివరకు మూసివేత..!
చందుర్తి మండలంలోని గొల్లవాడ పాఠశాల నిర్వహణ వ్యవహారం మరో వివాదానికి కారణమైంది. చందుర్తి పాఠశాలతో కలిపి నడుస్తున్న గొల్లవాడ పాఠశాలను ఉపాధ్యాయుల అభ్యంతరాలను పట్టించుకోకుండా వేరు చేశారన్న ఆరోపణలున్నాయి. అనంతరం అక్కడ ఒక ఉపాధ్యాయుడిని కేటాయించగా, కొద్దిరోజులకే ఆయన పరీక్షల బృందంలోకి వెళ్లడంతో పాఠశాల మూతపడినట్లు తెలుస్తోంది. ఆ పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థి సమాచార నమోదు వ్యవస్థ నుంచి తొలగించి తిరిగి చందుర్తి పాఠశాలలో చేర్చినట్లు సమాచారం. ఒకే గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలు ఉన్నప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వాటిని నడపాల్సి ఉండగా, కలిపి నడుస్తున్న పాఠశాలను ఎందుకు విడదీశారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉపాధ్యాయులు ముందుగానే అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోకపోవడం వెనుక కారణాలేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

ఉత్తర్వుల్లో జాప్యం.. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?
ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు, ప్రత్యేక విశ్రాంతి, ఇతర అధికారిక అనుమతుల ఉత్తర్వులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్న ఆరోపణలున్నాయి. కొన్ని సందర్భాల్లో ముందస్తు ఉత్తర్వులు లేకుండానే విశ్రాంతికి అనుమతించి, తరువాత ఉత్తర్వులు ఇస్తున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

చర్యలు ఎందుకు ఆలస్యం..?
ఒకవైపు మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వ సామగ్రి మాయమైన వ్యవహారం, మరోవైపు పాఠశాలల నిర్వహణలో వివాదాలు, ఉపాధ్యాయుల విధులు, విశ్రాంతి నమోదులో నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలు.. ఇలా వరుసగా అనేక అంశాలు బయటకు వస్తున్నా సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా విద్యా శాఖ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఈ వ్యవహారాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని ఉపాధ్యాయ వర్గాలు కోరుతున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

ఇకపై ఆ ప్రొసీజర్ మెట్ల బావులకు కూడా వర్తింపజేస్తాం



హైదరాబాద్:
తెలంగాణలో చెరువుల పునరుద్ధరణకు అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ)లను ఇకపై చారిత్రక మెట్ల బావుల పరిరక్షణకు కూడా వర్తింపజేయనున్నట్లు హైడ్రా (న్ణ=ూూ) కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెట్ల బావుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయి విధానంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి, వరద నియంత్రణ, కరవు నివారణ అంశాలపై వచ్చే మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సమావేశం కానున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఈ భేటీలో చెరువుల సంరక్షణతో పాటు ప్రాచీన మెట్ల బావుల పునరుద్ధరణను కూడా ప్రధాన ఎజెండాగా చేర్చనున్నట్లు చెప్పారు. చెరువులతో పోలిస్తే మెట్ల బావులు వికేంద్రీకృత జల వనరులుగా సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. గతంలో ఆలయాలు, చెరువుల పరిసరాల్లో ఉన్న అనేక మెట్ల బావులు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, వాటిని తిరిగి వెలుగులోకి తెచ్చి పునరుద్ధరిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో ఈ చర్యలు ఎంతో ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో దాదాపు అంతరించిపోయిన పలు చెరువులను హైడ్రా విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 160కి పైగా మెట్ల బావులు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కాగా, ఈ సదస్సు సందర్భంగా ఆకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ మెట్ల బావుల వారసత్వం, పూర్వకాలపు నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రస్తుత నీటి సంక్షోభం కారణంగా పురాతన నీటి పరిరక్షణ పద్ధతులపై ప్రాధాన్యత పెరిగిందన్నారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణకు సంబంధించిన కీలక అంశాలను క్యూర్ (జఖ=జు) చట్టంలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రాచీన జల వనరులకు జీవం పోయడం ద్వారా నగరంలో నీటి భద్రతను పటిష్ఠం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సంపాదకీయం



ప్రత్యామ్నాయం లేని రాజకీయ శూన్యంలో భారత్!

● 80 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో పాలకుల వైఫల్యాలు.. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తిచేసుకుంటున్న తరుణంలో దేశ రాజకీయ వ్యవస్థ ఎటువైపు వయనిస్తోందనే ప్రశ్న అత్యంత కీలకంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు విశ్వాసం కలిగించే రాజకీయ నాయకత్వం, స్పష్టమైన విధానాలు, సమర్థవంతమైన పాలన ఎంతో అవసరం. కానీ స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పాలించిన వివిధ రాజకీయ పార్టీలు ప్రజల ఆకాంక్షలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయాయనే విమర్శలు ఉన్నాయి. ఒక పార్టీపై అసంతృప్తి కలిగినప్పుడు మరో పార్టీకి అవకాశం ఇచ్చినా, ఆశించిన మార్పు కనిపించకపోవడంతో ప్రజలు రాజకీయ వ్యవస్థపైనే నిరాశకు గురవుతున్నారు. ఈ పరిస్థితి భారతదేశాన్ని ఒక క్లిష్టమైన రాజకీయ సందిగ్ధంలోకి నెట్టింది.స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగింది. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ రంగం, విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో అనేక విధానాలను రూపొందించింది. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పునాదులు వేసింది. అయితే కాలక్రమంలో పాలనలో లోపాలు, అవినీతి, కుటుంబ రాజకీయాలు, నాయకత్వ సమస్యలు, ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వంటి పరిణామాలు ఆ పార్టీ బలహీనతకు కారణమయ్యాయి. ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తిని గుర్తించి నరిదిద్దుకోవడంలో కాంగ్రెస్ విఫలమవడంతో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులకు అవకాశం ఏర్పడింది.కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు, సోషలిస్టులు ప్రజల ముందుకు వచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, కార్మికుల హక్కులు, రైతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని కూడా చేపట్టారు. అయితే జాతీయ స్థాయిలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగలేకపోయారు. అంతర్గత విభేదాలు, సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు, నాయకత్వ సమస్యలు, రాజకీయ చీలికలు వారి బలాన్ని తగ్గించాయి. ప్రజల ఆశలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా విస్తృతమైన రాజకీయ ప్రభావాన్ని చూపడంలో ఈ పార్టీలు విఫలమయ్యాయి.కాంగ్రెస్ బలహీనపడిన సమయంలో జనతా పార్టీ, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ వంటి కూటములు ప్రత్యామ్నాయాలుగా ముందుకొచ్చాయి. కాంగ్రెస్ అనుసరించిన విధానాల్లోని లోపాలను సరిదిద్ది, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని హామీ ఇచ్చాయి. అయితే భిన్న సిద్ధాంతాలు, వేర్వేరు రాజకీయ ప్రయోజనాలు కలిగిన పార్టీలు ఒకే వేదికపై ఎక్కువకాలం కొనసాగలేకపోయాయి. అధికార పంపిణీ, నాయకత్వ పోటీలు, పరస్పర విభేదాలు కూటముల పతనానికి దారితీశాయి. దీంతో దేశానికి స్థిరమైన ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను అందించడంలో అవి విఫలమయ్యాయి.ఈ రాజకీయ శూన్యంలో భారతీయ జనతా పార్టీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగింది. అభివృద్ధి, జాతీయవాదం, సాంస్కృతికవాదం అనే అంశాలను ముందుకు తీసుకొచ్చింది. దేశానికి కొత్త దిశను చూపగలమని ప్రజల్లో ఆశలు కల్పించింది. ముఖ్యంగా అవినీతి రహిత పాలన, ఆర్థిక ప్రగతి, ఉద్యోగ అవకాశాలు, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి హామీలు ప్రజలను ఆకర్షించాయి. అయితే కాలక్రమంలో ఈ హామీల అమలుపై ప్రశ్నలు తలెత్తాయి. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరుతున్నాయా? నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతోందా? రైతుల ఆదాయం పెరుగుతోందా? సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశాలయ్యాయి.జాతీయవాదం, సాంస్కృతికవాదం పేరుతో ముందుకు తీసుకెళ్తున్న రాజకీయ విధానాలపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశ ఐక్యత, సామాజిక సామరస్యం, మతసామరస్యం ప్రజాస్వామ్యానికి పునాదులు. కానీ మత, కుల, ప్రాంతీయ విభేదాలు పెరిగే పరిస్థితులు ఏర్పడితే దేశ సమగ్రతకు విఘాతం కలిగే ప్రమాదం ఉంది. అభివృద్ధి పేరుతో ప్రజల ప్రాథమిక సమస్యలను పక్కనపెట్టకూడదు. జాతీయవాదం అంటే దేశంలోని ప్రజలందరి సంక్షేమం, సమాన అవకాశాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కూడా అని పాలకులు గుర్తించాలి.దేశంలోని రాజకీయ సంక్షోభానికి మరో ముఖ్యమైన కారణం ప్రజా సంక్షేమ విధానాల అమలులో చిత్తశుద్ధి లోపించడం. స్వాతంత్ర్యానంతరం భూ సంస్కరణలు, పంచాయతీరాజ్ వ్యవస్థ, సహకార సంస్థలు, సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం వంటి లక్ష్యాలు నిర్దేశించారు. కానీ అనేక ప్రాంతాల్లో ఈ వ్యవస్థలు రాజకీయ పలుకుబడి కలిగినవారి చేతుల్లోకి వెళ్లాయి. ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు కొందరికే పరిమితమయ్యాయి. ఫలితంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఆశించిన మార్పులు రాలేదు.పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగం లక్ష్యంగా నిర్దేశించింది. స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు, విధులు బదిలీ చేయడం ద్వారా గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ అనేక సందర్భాల్లో స్థానిక సంస్థలు నిధుల కొరత, అధికారాల పరిమితులు, రాజకీయ జోక్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సహకార రంగం కూడా రైతులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ఆర్థిక బలాన్ని అందించాల్సి ఉండగా, కొన్నిచోట్ల రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారింది. ఈ వ్యవస్థలు సమర్థంగా పనిచేసి ఉంటే గ్రామీణ భారతదేశంలో గణనీయమైన మార్పులు వచ్చేవి.ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కేవలం కాంగ్రెస్ లేదా బీజేపీ వైఫల్యాల గురించి మాత్రమే చర్చించడం సరిపోదు. దేశాన్ని పాలించిన ప్రతి రాజకీయ పార్టీ తన బాధ్యతలను ఎంతవరకు నిర్వర్తించిందనే అంశాన్ని సమీక్షించుకోవాలి. ఎన్నికల్లో గెలవడం, అధికారాన్ని చేపట్టడం రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం కాకూడదు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం, నిరుద్యోగాన్ని తగ్గించడం, పేదరికాన్ని నిర్మూలించడం, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడం, రైతుల సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలే పాలనకు గీటురాయిగా ఉండాలి. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టే చర్యలకు మధ్య అంతరం కనిపిస్తుండటంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ప్రపంచవ్యాప్తంగా కూడా ఇలాంటి రాజకీయ అసంతృప్తి కనిపిస్తోంది. వివిధ దేశాల్లో ప్రభుత్వాలు, సంప్రదాయ రాజకీయ పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమవుతున్నాయనే భావన బలపడుతోంది. ముఖ్యంగా యువతరం ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ఉపాధి అవకాశాలు లేకపోవడం, జీవన వ్యయం పెరగడం, ఆర్థిక అసమానతలు, అవినీతి, రాజకీయ నాయకుల స్వార్థపూరిత ధోరణులు యువతలో ఆగ్రహానికి కారణమవుతున్నాయి. గత తరాలు సాధించిన అభివృద్ధి తమకు ఆశించిన స్థాయిలో అవకాశాలను కల్పించడం లేదనే భావన కూడా యువతలో పెరుగుతోంది.ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో

నర్సింగ్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత.. కార్యాలయాలకు మాత్రం డిప్యుటేషన్ల వరద!

- ఒకచోట సిబ్బంది అధికం.. మరోచోట తీవ్ర కొరత
- బోధన మానేసి కార్యాలయాల్లో ఫ్యాకల్టీ విధులు
- డిప్యూటీ డైరెక్టర్ తీరుపై ఉద్యోగవర్గాల్లో విమర్శలు



హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి

రాష్ట్రంలోని నర్సింగ్ విద్యావ్యవస్థలో సిబ్బంది సర్దుబాటు గందరగోళంగా మారింది. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన అధ్యాపకులు కార్యాలయాల్లో ఫైళ్ల పనులకు పరిమిత మవుతుండగా, మరోవైపు పలు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు ఫ్యాకల్టీ కొరతతో సతమతమవుతున్నాయి. కొన్ని కళాశాలల్లో అవసరానికి మించి సిబ్బంది ఉన్నా, మరికొన్ని చోట్ల కనీస స్థాయిలో కూడా అధ్యాపకులు లేకపోవడం అధికారుల పని తీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నది. నర్సింగ్ విద్య నాణ్యతను పెంచాల్సిన సమయంలో డిప్యుటేషన్ల పేరుతో బోధనా సిబ్బందిని కార్యాలయాలకు తరలించడం చర్చనీయాంశంగా మారింది.

బోధనకు దూరంగా.. కార్యాలయాల్లో విధులు!

ఇటీవల సిరిసిల్ల, సంగారెడ్డి ప్రాంతాల నుంచి ఇద్దరు నర్సింగ్ ఫ్యాకల్టీ సభ్యులను నర్సింగ్ కౌన్సిల్‌కు డిప్యుటేషన్‌పై తీసుకొచ్చినట్లు సమాచారం. వాస్తవానికి వీరు నర్సింగ్ కాలేజీల్లో విద్యార్థినులకు పాఠాలు బోధించాల్సి ఉండగా, ప్రస్తుతం కౌన్సిల్ కార్యాలయంలో పరిపాలనా విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. రికార్డు అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్వహించాల్సిన పనులను సైతం వీరితో చేయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒక్కొక్కరికి ప్రభుత్వం నెలకు రూ.80 వేలకు పైగా వేతనం చెల్లిస్తున్నప్పటికీ, వారి బోధనా సేవలు విద్యార్థులకు అందడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీరిద్దరే కాకుండా మరికొందరు నర్సింగ్ ఫ్యాకల్టీ కూడా జిల్లాల నుంచి నగరాలు, పట్టణాల్లోని వైద్యారోగ్యశాఖ కార్యాలయాలు, ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

సంగారెడ్డిలో 18 మంది లెక్చరర్లు.. మరో 8 మంది డిప్యుటేషన్!

సిబ్బంది కేటాయింపుల్లో ఉన్న వ్యత్యాసానికి సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ పరిస్థితి ఉదాహరణగా నిలుస్తున్నది. ఈ కళాశాలలో ఇప్పటికే 18 మంది లెక్చరర్లు, ఐదుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తుండగా, అదనంగా టీచింగ్ ఆసుపత్రి నుంచి మరో ఎనిమిది మంది నర్సింగ్ ఆఫీసర్లను డిప్యుటేషన్‌పై తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గణనీయమైన సంఖ్యలో బోధనా సిబ్బంది ఉన్నచోట మళ్లీ ఆసుపత్రి సిబ్బందిని తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

మరోవైపు మూడు మందితోనే కాలేజీల నిర్వహణ!

సంగారెడ్డిలో ఇంతమంది సిబ్బంది ఉండగా, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో మాత్రం కేవలం ముగ్గురు చొప్పున ఫ్యాకల్టీ ఉన్నట్లు సమాచారం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులు లేక ఈ కళాశాలల్లో బోధన నిర్వహణ ఇబ్బందికరంగా మారుతున్నది. ఒకచోట అదనపు సిబ్బందిని సమకూర్చుకుంటుంటే, మరోచోట కనీస అవసరాలకు సరిపడా అధ్యాపకులు లేకపోవడం వ్యవస్థలో సమన్వయ లోపాన్ని బయటపెడుతున్నది. విద్యార్థుల సంఖ్య, బోధనా అవసరాలు, అందుబాటులో ఉన్న సిబ్బంది వివరాలను సమీక్షించి సమానంగా కేటాయించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నర్సింగ్ ఆఫీసర్ల సేవలపైనా ప్రభావం?

కొన్ని జిల్లాల్లో ఆసుపత్రుల్లో రోగులకు సేవలందించాల్సిన నర్సింగ్ ఆఫీసర్లను సైతం కాలేజీలకు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆసుపత్రుల్లో వైద్య సేవలు, కళాశాలల్లో బోధన.. రెండు వ్యవస్థలపైనా సిబ్బంది సర్దుబాటు ప్రభావం చూపుతున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ ఎంత మంది సిబ్బంది అవసరం, ఎక్కడ అదనంగా ఉన్నారు, ఎక్కడ కొరత ఉంది అనే అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందని ఉద్యోగవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఒకరికి రెండు బాధ్యతలు.. పెండింగ్‌లో కీలక ఫైళ్లు!

నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రస్తుతం నర్సింగ్ కౌన్సిల్ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. రెండు కీలక బాధ్యతలు ఒకే అధికారి నిర్వహిస్తుండటంతో నర్సింగ్ విద్య, కౌన్సిల్ పరిపాలనకు సంబంధించిన పనుల్లో జాప్యం జరుగుతున్నదనే విమర్శలు ఉన్నాయి. ప్రత్యేక అధికారిని నియమించకపోవడం కూడా సమస్యలను మరింత పెంచుతున్నదనే చర్చ జరుగుతున్నది. ముఖ్యంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంతో ప్రమోషన్లు నిలిచిపోయినట్లు ఉద్యోగవర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

నియామకాలు, బదిలీలపైనా ఆరోపణలు

ప్రిన్సిపాళ్ల నియామకాలు, జోన్ల మధ్య ఉద్యోగుల బదిలీలు, సిబ్బంది కేటాయింపుల విషయంలో డిప్యూటీ డైరెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉద్యోగవర్గాల నుంచి వినిపిస్తున్నాయి. సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారనే ప్రచారం ఉంది. అర్హతల విషయంలో తగిన పరిశీలన లేకుండానే కొందరిని ప్రిన్సిపాళ్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఫ్యాకల్టీ జోన్ల మార్పిడిలోనూ అవకతవకలు చోటుచేసుకున్నట్లు సిబ్బంది వర్గాలు చెబుతున్నాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రభుత్వం దృష్టి సారించేదెప్పుడు?

ఒకవైపు నర్సింగ్ విద్యా ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటుంటే, మరోవైపు విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకులను కార్యాలయాల పనులకు వినియోగించడం విరుద్ధంగా కనిపిస్తున్నది. కాలేజీల్లో ఫ్యాకల్టీ కొరతను పరిష్కరించడం, అనవసర డిప్యుటేషన్లను సమీక్షించడం, అదనపు సిబ్బందిని అవసరమైన కళాశాలలకు బదిలీ చేయడం, పెండింగ్ పదోన్నతులపై నిర్ణయం తీసుకోవడం అత్యవసరంగా మారింది. నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందా? లేక డిప్యుటేషన్ల గందరగోళం ఇలాగే కొనసాగుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో రైతులకు ముప్పు!

విదేశీ ఉత్పత్తుల పోటీతో దేశీయ వ్యవసాయానికి నష్టం.. రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యం కావాలి



ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నాయి. ఇందులో భాగంగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. దిగుమతి సుంకాలను తగ్గించడం, ఎగుమతులను ప్రోత్సహించడం, పెట్టుబడులకు అవకాశాలు కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం. అయితే వీటి వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనాలు కలిగే అవకాశం ఉన్నప్పటికీ, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.భారతదేశంలో ఎక్కువ మంది రైతులు చిన్న, సన్నకారు రైతులే. పరిమిత భూమి, అధిక సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువుల ధరల పెరుగుదలతో వారు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో రైతులకు భారీ సబ్సిడీలు, ఆధునిక యంత్రాలు, సాంకేతిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి దేశాల వ్యవసాయ ఉత్పత్తులతో మన రైతులు పోటీపడటం కష్టతరంగా మారుతుంది.వాణిజ్య ఒప్పందాల కారణంగా విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు తక్కువ ధరలకు భారత మార్కెట్‌లోకి వస్తే దేశీయ పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవచ్చు. మొక్కజొన్న, సోయాబీన్, పాల ఉత్పత్తులు, పప్పుధాన్యాలు, వంటనూనెలు, పండ్ల దిగుమతులు పెరిగితే ఆయా పంటలు పండించే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లలో ధరల ఒడిదుడుకులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది మరింత భారంగా మారుతుంది.దేశంలో పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ దిగుమతులపై ఆధారపడుతున్న పరిస్థితి ఆందోళనకరం. దేశీయ రైతులకు ప్రోత్సాహం అందించి ఉత్పత్తిని పెంచే బదులు విదేశీ దిగుమతులకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తే వ్యవసాయ స్వావలంబన లక్ష్యం దెబ్బతింటుంది.బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ యూనియన్, అమెరికా వంటి దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల్లో వ్యవసాయ రంగానికి ఎలాంటి రక్షణ కల్పిస్తున్నారనే విషయంపై స్పష్టత అవసరం. అంతర్జాతీయ వాణిజ్యం ద్వారా పారిశ్రామిక రంగానికి, ఎగుమతిదారులకు ప్రయోజనాలు కలగవచ్చు. కానీ ఆ ప్రయోజనాల కోసం రైతుల జీవనాధారాన్ని ప్రమాదంలోకి నెట్టకూడదు.ఇప్పటికే కనీస మద్దతు ధర, రైతుల రుణమాఫీ, సాగు పెట్టుబడుల తగ్గింపు వంటి డిమాండ్లతో రైతులు ఉద్యమిస్తున్నారు. 2020-21లో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రైతుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఈ అనుభవం నుంచి పాలకులు పాఠాలు నేర్చుకోవాలి. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవసాయ విధానాలను రూపొందించడం సరికాదు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. వాటి ద్వారా భారతీయ ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లలో అవకాశాలు పెరుగుతాయి. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులోకి వస్తాయి. అయితే దేశీయ వ్యవసాయ రంగానికి నష్టం కలగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి ఒప్పందాలను ఖరారు చేయాలి.దేశ ఆహార భద్రతకు రైతులే వెన్నెముక. వారి ఆదాయం, పంటలకు గిట్టుబాటు ధర, సాగు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అంతర్జాతీయ వాణిజ్యాన్ని విస్తరించే క్రమంలో దేశీయ రైతుల ప్రయోజనాలను విస్మరించకూడదు. విదేశీ మార్కెట్లతో పోటీపడేలా రైతులకు సబ్సిడీలు, ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. వాణిజ్యాభివృద్ధితోపాటు రైతుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇచ్చినప్పుడే దేశం నిజమైన ఆర్థిక స్వావలంబన సాధించగలదు.

మేము.. పిల్లలం



మేము చిన్న పిల్లలం
బడికి వెళ్లు బాలలం
అల్లరి చేయు పిడుగులం
అలక వహించే బుడుగులం

అవనికి వెలుగులం
ప్రకృతి ఒడినందు పాపలం
ఉరుకులు పరుగులతో పయనించే జీవులం
సెలయేటి ప్రవాహంలా ప్రయాణించే మనుజులం

చదువు, సంస్కారం నేర్చుకుంటాం..
అందరికి అనురాగం పంచుతాం..
మానవత్వాన్ని పెంచుతాం!

భరతమాత ముద్దు బిడ్డలం
రేపటి భారతావని పౌరులం
భావి భారతానికి విధాతలం
రేపటికి వీర,ధీర.. సైనికులం

సంతోషంగా జీవిస్తాం,
ప్రతి ఇంటా ఆనందంను పంచేస్తాం.!
ఇంటిల్లిపాదిని ఆహ్లాదంతో ముంచేస్తాం..!!



ఎన్.రాజేష్-కవి,జర్నలిస్ట్,
హైదరాబాద్-9849335757.

"బాలల దినోత్సవం"

బుడిబుడి అడుగుల బుజ్జాయిలు..
బుడతడి మాటల ముద్దాయిలు..
కల్మషం ఎరుగని మనసులతో
కనువిందు చేసే దేవతలు!

అమ్మ ఒడిలో ఆడుకుంటూ..
నాన్న వేలిని పట్టుకుంటూ..
అందమైన లోకాన్ని చూస్తూ
ఆనందాల బాటలో సాగుతూ!
చిలిపి చేష్టల చిన్ని ప్రాణాలు..

చిలక పలుకుల తీయని రాగాలు..
వారి నవ్వులే ఇంటికి వెలుగులు
వారి ఆటలే ఆనంద హరివిల్లులు!
చదువుల బాటలో ఎదగాలి..
చక్కని సంస్కారంతో నడవాలి..

మానవత్వపు మమతలు పంచుతూ
మంచి పౌరులుగా రూపుదిద్దుకోవాలి!
పిల్లలే రేపటి ఆశాకిరణాలు..
దేశ భవితకు వారే వారధులు..
వారి కలలకు రెక్కలు తొడిగి
విశ్వవిజేతలుగా ఎదగనిద్దాం!

పసితనమే ఓ అందమైన కావ్యం..
పిల్లల నవ్వులే ప్రకృతి సౌందర్యం..
వారిని ప్రేమగా పెంచడమే మన ధర్మం..
వారి బంగారు భవిష్యత్ కు దారులు వేద్దాం!...



అంబటి నారాయణ
నిర్మల్

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జడలపేట విద్యార్థి అబూ బకర్



భూపాల్ పల్లి జోర్దార్ ప్రతినిధి:నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లిలో 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు చిట్యాల మండలం జడల పేట పాఠశాల 10 వ తరగతి విద్యార్థి మహమ్మద్ అబూ బకర్ ఎంపికైనాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె వాసంతి తెలిపారు. ఈనెల 13 ,14, 15 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని విద్యార్థికి అదేవిధంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నూకల లింగయ్య అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా వీరిని గ్రామ సర్పంచ్ కర్రు లక్ష్మీ ప్రతాపరెడ్డి ఎ ఎ పి సి చైర్మన్ స్వప్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు మధు, లక్ష్మీ , పావని,లావణ్య, రజిత, శరత్ బాబు,రఘుపతి, రజిత మరియు గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు



● కిట్స్‌లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:విద్యార్థుల్లో పఠనాసక్తి, సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు, చర్చావేదికలు, పుస్తక ప్రదర్శన వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న వారోత్సవాల సందర్భంగా కళాశాల గ్రంథాలయ సమాచార బ్రోచర్‌ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, గ్రంథాలయ కమిటీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ బి. రమాదేవి తదితరులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మానవుల భావోద్వేగ మేధస్సును, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని భర్తీ చేయలేదన్నారు.విద్యార్థులు కేంద్ర గ్రంథాలయ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ బి. రమాదేవి మాట్లాడుతూ, కళాశాలలో ఆధునిక డిజిటల్ గ్రంథాలయ సదుపాయాలతో పాటు 17,309 శీర్షికలతో 89,297 పుస్తకాలు, 6,035 ఈ-పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.డాక్టర్ కె. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు నవంబర్ 18న ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి. వెంకటేష్,డాక్టర్ డి. ప్రభాకర చారి, ఏఏఓ ఎస్.సతీష్, డాక్టర్ ఆర్. శ్వేత, డాక్టర్ ఎం. నిరంజన్,డాక్టర్ ఎం. అరుణ్, సుమలత, తోట రాజు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

● వైద్య సేవలు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలుపై సమీక్ష

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు.
ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య న్యూ శాయంపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు.అవుట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయాలని ఆదేశించారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణా రావు ధర్మసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని కరుణాపురం సబ్‌సెంటర్,మడికొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి హసన్‌పర్తి అర్బన్ హెల్త్ సెంటర్‌లో టీకాల కార్యక్రమం అమలును పరిశీలించారు.
ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.



ఉచిత శిక్షణతో ఉపాధి బాట సింగరేణి సేవా సమితి ముందడుగు!



● మహిళలు, నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలిలి

సింగరేణి జోర్దార్ ప్రతినిధి:ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు సూచించారు.శనివారం సెంటనరీ కాలనీలోని సేవా భవన్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. టైలరింగ్, మగ్గం వర్క్, జనపనార సంచుల తయారీ తదితర విభాగాల్లో ఈ శిక్షణ అందిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సేవా సమితి పలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.గతంలో ఈ శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు మహిళలు ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు, నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పర్సనల్ విభాగాధిపతి పి. రాజేశం, సమన్వయ అధికారి టి. ప్రీతి, సేవా కార్యదర్శి ఆర్. ఉమాదేవి, సేవా సమన్వయకర్త కె. సుధాకర్, సేవా సభ్యులు, శిక్షకులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

మందు ముట్టుకుంటే లక్ష జరిమానా!



● కూచిరాజ్‌పల్లిలో గ్రామ ప్రజల సంచలన నిర్ణయం.. సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం

మంథని జోర్దార్ ప్రతినిధి:మద్యం మహమ్మారికి అడ్డుకట్ట వేసి గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలనే లక్ష్యంతో మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజ్‌పల్లి ప్రజలు కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రజల సమక్షంలో పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు.

బెల్టు షాపులకు ఇక చోటు లేదు!

గ్రామంలో ఎవరూ బెల్టు షాపులు నిర్వహించకూడదని, గ్రామ కమిటీ నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పెద్దలు స్పష్టం చేశారు. ఈ మేరకు మంథని ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేసి, గ్రామంలో మద్యం విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న మద్యం

బెల్టు షాపుల కారణంగా యువతతో పాటు పలువురు మద్యానికి బానిసలవుతున్నారని గ్రామ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం సేవించడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, రోజంతా కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించకుండా మద్యానికి ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. మద్యం అందుబాటులో ఉండటంతో కుటుంబాల్లో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.లక్ష జరిమానా!

గ్రామ కమిటీ తీర్మానాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయించినా, గ్రామ కమిటీ నిబంధనల ప్రకారం మద్యం సేవించినా లక్ష రూపాయల జరిమానా విధించాలని నిర్ణయించినట్లు కమిటీ పెద్దలు వెల్లడించారు. జరిమానా రూపంలో వసూలైన మొత్తాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి చట్టప్రకారం చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హెచ్చరించారు.
గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ కమిటీ పెద్దలు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి రాజయ్య, సభ్యులు కామణి రమేష్, మాదేశి శ్రావణ్ కుమార్, అంబటి నర్సింగ్, మిట్టపల్లి కిషోర్, నాగేల్లి జానీ, దూడపాక శ్రీధర్, నక్క వివేక్, అంబటి కొమురయ్య, అంబటి సదానందం, లోడీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు మాదేశి పద్మ, యువజన సభ్యులు అంబటి సాయి, దాసరి కుమార్, కామణి వెంకటేష్, వేముల మధు, కామణి పవన్, మాదేశి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు చిన్నారుల సందడి!





రామగిరి జోర్దార్ ప్రతినిధి:మండలంలోని కల్పచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సెంటనరీ కాలనీలోని హిల్ ఫోర్ట్ హైస్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలకు పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భారతదేశ భవిష్యత్తు పౌరులని, వారి ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సంస్కారాలను అందించేందుకు తమ పాఠశాలల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జ్ఞాపకార్థం జరుపుకునే బాలల దినోత్సవం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతుందని అన్నారు.వేడుకల్లో భాగంగా ప్రీ ప్రైమరీ చిన్నారులు వివిధ వేషధారణలతో నిర్వహించిన పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, వేషధారణ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాలల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

రాజాపూర్ అభివృద్ధిపై కాంగ్రెస్ ఎదురుదాడి!



● 708 ఎకరాల భూసేకరణపై బహిరంగ చర్చకు సిద్ధం

● తప్ప నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తా: భాగ్యలక్ష్మి--కొమురయ్య

రామగిరి జోర్దార్ ప్రతినిధి:రాజాపూర్ గ్రామ అభివృద్ధి, 708 ఎకరాల సింగరేణి భూసేకరణ వ్యవహారంపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తిప్పికొట్టారు. గత పదేళ్ల పాలనలో జరిగిన నిర్ణయాలు, భూసేకరణ పరిణామాలపై ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధమని సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య ప్రకటించారు.
కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భూసేకరణ సమయంలో ఎకరానికి మొదట రూ.9.70 లక్షలు, ఆ తర్వాత రూ.4.25 లక్షల పరిహారం ప్రకటించడం, అనంతరం రూ.11.50 లక్షలు ఇప్పిస్తామంటూ ఇచ్చిన హామీలపై గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులు, ఇంటి నిర్మాణ అనుమతులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇచ్చిన తీర్మానాలపై కూడా గత పాలకవర్గం వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు.తమ పాలకవర్గం గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎలాంటి తీర్మానాలు చేయలేదని స్పష్టం చేశారు.పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలు, విలేకరుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని గత పాలకులకు సవాల్ విసిరారు.
తాను తప్పు చేసినట్లు ఆధారాలతో నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు.
గత పదేళ్ల పాలనలో జరిగిన తప్పిదాలను కూడా ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లెల సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, యువజన నాయకుడు శ్రీనివాస్, వార్డు సభ్యుడు పుట్ల సంతు, కాంగ్రెస్ నాయకులు మొగిలి రేణుక, నామని కొమురయ్య, మాటేటి రవికుమార్, నవీన్, రాజమల్లు, సుమన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులుగా ఆకుల రాజు, రమేష్ రెడ్డిల ఎన్నిక

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:మంచిర్యాల జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల, నూతన కార్యవర్గాన్ని, రాష్ట్ర ప్రతినిధుల ఆదేశాను సారం శుక్రవారం స్థానిక ఎం కన్వెన్షన్ హాల్లో ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.

రాష్ట్ర నాయకులు ఏకగ్రీవం చేయాలని చివరి వరకు ప్రయత్నించిన ఫలించకపోవడంతో ఎన్ని కలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

స్థానిక ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పూరెల్ల లక్ష్మణ్, ఒక గ్రూపుగా, సాక్షి దినపత్రిక బ్యూరో, ఆకుల రాజు ఒక వర్గంగా, ఏర్పడి హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు, ఈ పోరులో లక్ష్మణ్ 67 ఓట్లు సాధించి ఓటమి పాలు కాగా, 136 ఓట్లతో ఆకుల రాజు అధ్యక్షునిగా గెలుపొందారు. ఆకుల



రాజు గ్రూప్ కి చెందిన కార్యదర్శి తన ఇద్దరి సమీప ప్రత్యర్థులపై 127 ఓట్లతో కార్యదర్శి గా గెలుపొందారు.

ఉపాధ్యక్షులుగా పిట్టల రాజేందర్, బోనగిరి కుమారస్వామి, మద్దెల సంజీవులు గెలుపొం దారు. కోశాధికారిగా తన ఇద్దరి ప్రత్యర్థులను ఓడించి నేరెళ్ల రమేష్ గెలుపొందారు. సంయుక్త కార్యదర్శులుగా బచ్చల సుభాష్, మేడ మురళీ ధర్, సాధుల ఉదయ్ కుమార్, ఒజ్జాల శ్రీనివా సులు,కార్యవర్గ సభ్యులుగా ఏ, రాజేష్, ఆవుల శ్రీధర్, భూపతి రవి, దుస్స అవినాష్, దండ బోయిన భాస్కర్, దొంతమల్ల రాజన్న, జాన పట్ల శ్రీధర్, మల్యాల సంతోష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఓరుగంటి సత్యనారాయణ, కడారి శ్రీధర్, కారుకూరి సదానందం, కోట కిరణ్ కుమార్, కె నారాయణ రెడ్డి, సిహెచ్ జనార్దన్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

అనంతరం గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ, ఎన్నికల వరకే గ్రూపులుగా ఉన్నా మనమందరం, సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఏ వాగ్దానాలు ఇచ్చామో, వాటన్నింటిని రాష్ట్రస్థాయి ప్రతినిధుల దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధుల, అధి కారుల దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు, మీ అందరి సహాయ సహకారాలతో కృషి చేసా మని హామీ ఇచ్చారు. ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించిన ప్రతినిధులకు, గెలుపుకు కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా, కృషి చేసిన జర్న లిస్టు మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

బాలల దినోత్సవం సందర్భంగా టిఫిన్ బాక్సుల పంపిణీ



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్‌పర్తిలోని 66వ డివిజన్ సుజాత విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకురాలు ఆకుతోట ఊర్మిళాదేవి నాలుగో వర్ధంతి సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాం తారామ్ కర్ణ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు 500 టిఫిన్ బాక్సులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్,ఆత్మ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి చంద్రమోహన్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లా డుతూ,44 సంవత్సరాల క్రితం హసన్‌పర్తిలో పాఠశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఆకుతోట ఊర్మిళాదేవి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రిన్సి పాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ తన తల్లి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, సం స్కారం,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ గూడూరు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయు లు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మాఫియాపై పోరాటమే కథాంశం

'స్కాలర్' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ!

- యువతను చైతన్యపరిచే సందేశాత్మక చిత్రంగా 'స్కాలర్' రూపకల్పన
- బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాల ప్రదానం

హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి:డ్రగ్స్, గంజాయి మహ మ్మారి నుంచి యువతను కాపాడటమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కుతున్న సందేశాత్మక చిత్రం 'స్కాలర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శనివారం బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా ఆవిష్కరిం చారు.శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్, సం తోష్ ఫిలిమ్స్, రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం చాంబర్ వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిం చారు. పొగాకు శిరీష మహేష్ (న్యూజెర్సీ, అమెరి



కా) సౌజన్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కౌశిక్, ప్రతిభా సిన్హా హీరోహీరోయిన్లుగా నటిస్తు ండగా, సుధాకర్ గౌడ్, పెంచల్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.బి.జి.ఆర్. మైనింగ్ డైరెక్టర్ బాలకోటి రెడ్డి ముఖ్య అతిథిగా, జూబ్లీహి ల్స్ క్లబ్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి, రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెంచల్ రెడ్డి విశిష్ట అతిథులుగా హా జరై చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

లిడ్రగ్స్ మాఫియాపై ఉత్కంఠభరిత పోరాటంలి దర్శక నిర్మాత డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో పలు సందేశాత్మక బాల ల చిత్రాలను నిర్మించిన తమ బృందం ఈసారి యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్, గంజాయి సమస్యను ప్రధాన ఇతివృత్తంగా ఎంచుకున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం, యువతను ఈ మహమ్మారి నుంచి రక్షించడం వంటి అంశాలను సినిమాలో చూపించనున్నట్లు వివరించారు.మాదకద్రవ్యాల బాధితులకు ఉప యోగపడే ఔషధాన్ని కనిపెట్టి అంతర్జాతీయ గుర్తింపు పొందిన యువకుడి కథగా సినిమా సాగుతుందని తెలిపారు. ఆ క్రమంలో డ్రగ్స్ మా ఫియా అతని కుటుంబాన్ని, చెల్లెలిని లక్ష్యంగా చేసుకోవడం, ఆ మాఫియాపై ఆధ్యాత్మిక నేపథ్యం తో హీరో చేసే పోరాటం ప్రేక్షకుల్లో ఉత్కంఠ కలిగించేలా ఉంటుందని వెల్లడించారు. త్వరలోనే చిత్రీకరణకు సంబంధించిన వివరాలను ప్రకటిస్తా మని తెలిపారు.

లిప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారంలి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిలింనగ ర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞా పికలు, బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు అం దజేసి సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహించ డమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహ కులు తెలిపారు.

రాకెట్ చేతపట్టి రణరంగంలోకి క్రీడాకారుల ప్రతిభకు పరీక్ష!

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులు కృషి చేయాలి: ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్

రామగిరి జోర్దార్ ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా స్థాయి పా ఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జేఎన్టీయూ మంథని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-17 బాలబాలికల బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉత్సాహ ంగా పాల్గొన్నారు.ఉదయం 9 గంటలకు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, వ్యాయా మ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర బాధ్యులు కొము రోజు శ్రీనివాస్, విజయకుమార్ కలిసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పెద్దపల్లి జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, గతంలో ఈ ప్రాంతం నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ, అంత



ర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు కూడా బ్యాడ్మింటన్‌ను వృత్తి పరమైన క్రీడగా ఎంచుకొని నిరంతర సాధనతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జేవీటీ యూ మంథనిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఇండోర్ స్టేడియం క్రీడాకారులకు ఎంతో ఉపయో గకరంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జావిద్, ఖాజాబీ, వెం కటేష్, సతీష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట దర్గా పాఠశాలలో బాలల దినోత్సవం

హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:బాలల దినోత్సవ సందర్భంగా జి హెచ్ ఎస్ కాజీపేట జాగీర్,దర్గా పాఠశాలలో ప్రార్థనా సమావేశంలో ప్రత్యేకమైన యూనిఫామ్స్ ధరించిన విద్యార్థులతో పరేడ్ చేయించి, ప్రమాణం చేయించారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గత సంవ త్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఏర్పాటు చేసిన "హౌస్ సిస్టం అండ్ స్టూడెంట్స్ కౌన్సిల్" కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో గతంలో మాక్ ఎన్నికల ద్వారా ఎన్నికైన నాలుగు హౌస్ గ్రూపుల లీడర్స్ తో,హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ విద్యార్థి నాయకులతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సం ఘ సేవకులు, సామాజికవేత్త నిమ్మని శ్రీనివాస్



హాజరై బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలం గాణ ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే విద్యా ర్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవ డటానికి మంచి కార్యక్రమం ప్రవేశపెట్టిందని, విద్యార్థి దశ నుంచి పాఠశాలలో నేర్చుకున్న నా యకత్వ లక్షణాలు, భవిష్యత్తులో ఎంతగానో ఉప యోగపడతాయని తెలియజేశారు. విద్యార్థులు ఎంత ఎదిగినా ఒదిగి ఉండి, ఉపాధ్యాయులను పెద్దలను గౌరవించి దేశాభివృద్ధికి తోడ్పడాలని హితవు పలికారు.

ప్రార్థన సమయానంతరం బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎమ్ ఎమ్. స్వామి అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఉపాధ్యాయుల ఉపన్యాసాలు, విద్యార్థుల పాటలు, డ్యాన్సులు,స్కిట్ల ప్రదర్శనలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ కట్కూరి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు బి. సతీష్ పాల్, ఫిజికల్ డైరెక్టర్.డి వేణుగోపాల్ రెడ్డి, ఎన్.రాజు, బి.సునీత, టి. రాంగోపాల్, ఎండి. శంషుద్దీన్, ఎస్. రాహుల్, వరలక్ష్మి, ఛాత్రో పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొర్రె కిరణ్
- నెహ్రూ జయంతి సందర్భంగా నివాళులు

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:దేశ తొలి ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహ ర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్‌లో ఘనంగా నివాళుల ర్పించారు.66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గొర్రె కిరణ్ కుమార్ మాట్లాడుతూ..దేశంలో విద్య, విజ్ఞానం,శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి పం డిట్ జవహర్‌లాల్ నెహ్రూ వేసిన పునాదులు నేటి



భారత ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొ న్నారు.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందిం చడంతో పాటు బాలల హక్కులను కాపాడాలని, కుల,మత,వర్గ వివక్షలకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి వెంకన్న, పెద్దమ్మ నరసింహారాములు,ఆరెల్లి వెంకటస్వామి, గరిగే రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"ఎల్నినో ప్రభావం తో నీటి కొరత"

ఎల్‌నినో ప్రభావంతో వర్షాపాతంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి పరిణామాలు ఎదు రవుతున్నాయి. నేపథ్యంలో నీటి వనరుల పరిర క్షణపై ఇప్పటి నుంచే దృష్టిసారించాల్సిన అవస రం ఉంది. భవిష్యత్తులో తాగు నీటి కొరత ఏర్పడ కుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించు కోవాలి. మరోవైపు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించు కోవా ల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. వాహనాల శుభ్రత, భవన నిర్మాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, వాటర్‌ప్లాం ట్లు, పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో నీటిసరఫరా వ్యవస్థలో నీటి వినియోగాన్ని సమీక్షించాలి. ఎక్క డ ఎంత ఖర్చువుతుంది ? ఎంత వృథా అవుతో ంది? పొదుపునకు ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు ? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాలి. నీటిని పొదుపు చేయడం అంటే విని యోగాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదు. అవసరానికి మిం చి వాడకుండా, వృథాను అరికట్టి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడమే లక్ష్యం కావాలి. ఇ ందు కోసం కేంద్ర జలసంఘం, భూగర్భ జల సంస్థ పలు మార్గదర్శకాలు ఇచ్చింది.ఎల్‌నినో ఇ ప్పుడు ప్రపంచాన్ని భయపెడుతున్న ఓ ప్రకృతి విపత్తు. దీని ఫలితంగా తీవ్ర వర్షాభావ పరిస్థితు లు ఏర్పడి గడ్డుకాలం ఎదురవుతోంది. ముమ్ము ందు తీవ్ర జలగండం పొంచి ఉందన్న హెచ్చరి కలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ క్రమంలో ప్రతీ చుక్కా కీలకంగానే మారుతుంది. నీటి వృథా ను అరికడితే కొరత నుంచి కాస్తయినా ఉపశ మనం దక్కే అవకాశా లున్నాయని నిపుణులు చె బుతున్నారు. అయితే నగరాలు, పట్టణాల్లో కా ర్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, జీపులు, లారీ లు, డీసీఎంలు, వ్యాన్ల శుభ్రతకు పెద్ద మొత్తంలో నీరు వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పైపు ల ద్వారా నీరంతరం నీటిని వదులుతు వాహనాలు కడగడంవల్ల అవసరానికి మించి ఖర్చు వుతోంది. ఉదా హరణకు ఒక కారును పైపుతో కడగడానికి 150 లీటర్ల నీరు వినియోగిస్తే అదే నీటితో 55లీటర్ల చొప్పున ఇద్దకి రిపైగా వ్యక్తుల రో జువారీ సరఫరా అవసరాన్ని తీర్చవ చ్చు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో సర్వీసింగ్ సెంటర్లు ఉన్నాయి. వీటికి అదనంగా కార్లు, బైక్ షోరూం సర్వీసింగ్ కేంద్రాలు ఉన్నాయి.

హోటళ్లు, రెస్టారెంట్లలో వంట, పాత్రల శుభ్రత, గదు ల నిర్వహణ, మరుగుదొడ్లు, లాండ్రీ లాంటి అవస రాలకు నీటిని ఉపయోగిస్తారు. ముఖ్యంగా కుళాయిలను తెరచి ఉంచడం, పాత్రలను నిరం తరం ప్రవహిం చే నీటితో శుభ్రం చేయడం, తు వ్వాళ్లు, దుస్తులను అవసరానికి మించి ఉతకడం వల్ల నీటి వినియోగం పెరుగుతుంది. హోటళ్లు, రెస్తారెంట్లు దాదాపు వేలకు పైగా ఉన్నాయి. ఇవి కాకుండా అల్పాహార బండ్లు, టిఫిన్ సెటర్లు, పాస్ట్‌ఫుడ్ సెంటర్లు అదనంగా ఉన్నాయి

కేంద్ర భూగర్భ జల అథారిటీ అందుబాటులో ఉం చిన భవనాల నీటి అవసరాల మార్గదర్శకాల ప్ర కారం.. త్రీ స్టార్ వరకు హోటళ్లలో వంటగది, టా ండ్రీ, సిబ్బంది అవసరాలు, ఇతర నీటి వినియో గాలను మినహాయించి ఒక్కొక్కరికి రోజుకు సుమారు 180 లీటర్ల అవసరాన్ని ప్రామాణికంగా



చెబుతు న్నారు. 4 స్టార్ అంతకంటే ఎక్కువ స్థా యి హోటళ్లకు ఈ పరిమాణం 320 లీటర్లు. రెస్టారెంట్లలో ఒక్కో సీటుకు రోజుకు 70 లీటర్లు నీటి అవసరాన్ని సూచించారు. హోటళ్లు, రెస్టారె ంట్లలో నీటి వినియోగంపై ఆడిట్ నిర్వహించేలా పోత్రహించాలి. నీటి లీకేజీలు, అధిక వినియోగం ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. నిబంధనలకు అనుగుణంగా మురునీటి శుద్ధి వ్యవస్థ లు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. శుద్ధిచేసిన నీటిని ఫ్లషింగ్, తోటల నిర్వహణ, ఇతర అనుమ తించిన అవసరాలకు వినియోగించేలా చూడాలి. తడి వస్త్రం, బకెట్ పద్ధతిలో శుభ్రం చేస్తే సుమా రు 15-30 లీటర్లతో పని పూర్తి చేయవచ్చు ద్విచక్ర వాహ నాన్ని శుభ్రం చేయడానికి పద్ధతిని బట్టి సుమారు 10-30 లీటర్ల వరకు అవసర మవుతుంది. వాణిజ్య వాహన శుభ్రత కేంద్రాల్లో నీటీ వినియోగంపై తనిఖీ ం నిర్వహించాలి. నీటిని పునర్వినియోగం చేసే వాషింగ్ పరికరా లను పోత్రహించాలి. తాగునీటికి బదులుగా అందుబా టులో ఉన్న శుద్ధిజచేసిన పునర్వి నియోగ నీటిని ఉపయోగించేలా ప్రోత్సహించాలి.

తాగునీటి శుద్ధిచేసి ప్యాకెజ్డ్ వాటర్‌గా విక్రయించే ప్లాంట్లలో ముడినీటిని శుద్ధి చేయడం, ఫిల్టర్లను శుభ్రం చేయడం, రివర్స్ ఆస్మోసిస్ ప్రక్రియ, పరి కరాల ప్రక్రియ, పరిసరాల నిర్వహణకు నీటిని వినియోగిస్తారు.ఈ ప్రక్రియల్లో వచ్చే వ్యర్థనీటిని సక్రమంగా నిర్వహించకపోతే నీటివృథా పెరుగు తుంది. వాటర్ ప్లాంట్లలో నీటి వినియోగం వాటి ఉత్పత్తి సామర్థ్యం, శుద్ధి సాంకేతి కత, రావాటర్ నాణ్యత, నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. ప్లాం ట్లలో రా వాటర్ వినియోగం, తుది ఉత్పత్తి, వ్యర్థ జలాల వివరాలను నమోదు చేయించాలి. అను మతులు, వర్తించే నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్లు పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేయాలి. ఆర్‌వో ప్రక్రియలో వచ్చే నీటిని నాణ్యతను పరీక్షి ంచిన తర్వాతే అనువైన ఇతర అవసరాలు విని యోగించే అవకాశాలను పరిశీలించాలి.

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

ఎంబీబీఎస్ అర్హత లేకుండానే అల్లోపతి వైద్యం

- క్లినిక్ నిర్వాహకుడు అన్వర్ పాషా పై కేసు నమోదు

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)వైద్య అర్హత లేకుండానే క్లినిక్ నిర్వహిస్తూ ప్రజలకు అల్లోపతి వైద్యం అందిస్తున్న వ్యక్తిపై వీణవంక పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం.. వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కేబీ క్లినిక్‌లో మహమ్మద్ అన్వర్ పాషా ఎంబీబీఎస్ అర్హత లేకుండానే రోగులకు అల్లోపతి వైద్యం అం దిస్తూ, మందులు సూచిస్తున్నట్లు 2025 డిసెం బర్ 23న తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డ్రగ్ కం ట్రోల్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తని ఖీల్లో గుర్తించారు.

ఈ వ్యవహారంపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఇచ్చి న ఫిర్యాదు మేరకు నవంబర్ 13న వీణవంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ



ఆవుల తిరుపతి తెలిపారు. ఈ ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

పీలుకుర్తి పాఠశాలలో చాచా నెహ్రూకు నివాళి



హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పులుకుర్తిలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమం ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి. మురళీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నెహ్రూ జీవిత విశేషాలు, పిల్లలపై ఆయనకున్న ప్రేమాభిమానాలు, బాలల దినోత్సవ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.

పిల్లల నవ్వుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ,వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించడమే బాలల దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉత్సాహంగా ప్రసంగాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవసేన, కవిత, రాజు, రామకృష్ణ, ఎం. ధన్జి, జె. రాజేశ్వర్ పాల్గొన్నారు.

బీసీ, ఓబీసీల బలానికి
సెంటనరీలో ప్రత్యేక చిరునామా కావాలి!

- సంఘం కార్యకలాపాలకు క్వార్టర్ కేటాయించండి
- ఆర్జీ-3 జీఎంకు వినతిపత్రం అందజేసిన బీసీ, ఓబీసీ నాయకులు



రామగిరి జోర్దార్ ప్రతినిధి:సింగరేణిలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి సంక్షేమం, హక్కుల సాధన కోసం ప్రత్యేక కార్యాలయం అవసరమని సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్‌ను కలిసి సెంటనరీ కాలనీలో సంఘం కార్యాలయం కోసం క్వార్టర్ కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.సంఘం అధ్యక్షుడు ఎ. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ ఆదేశాల మేరకు ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల ఉపాధ్యక్షుడు తుమ్మ మధుసూదన్, ఏరియా ప్రధాన కార్యదర్శి నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఈ వినతిపత్రం సమర్పించారు.

యాజమాన్యం స్పందన అభినందనీయం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగుల సంక్షేమం పట్ల సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేక లైజన్ అధికారిని నియమించడం, సంఘానికి గుర్తింపు, ప్రోత్సాహం అందించడం హర్షణీయమన్నారు. ఇందుకు యాజమాన్యానికి బీసీ, ఓబీసీ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

హక్కుల సాధనకు సంఘం వేదిక

సింగరేణిలో అధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఓబీసీ ఉద్యోగుల సమస్యలు, పదోన్నతులు, పని ప్రదేశాల్లో ఎదురయ్యే ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే ఆశయాల స్ఫూర్తితో ఉద్యోగులందరినీ ఐక్యంగా ముందుకు నడిపించడమే లక్ష్యమన్నారు.

సెంటనరీ కాలనీలో క్వార్టర్ కేటాయించాలి

ఆర్జీ-3 ఏరియాలో వేలాది మంది బీసీ, ఓబీసీ ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ సంఘ సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేక కార్యాలయం లేదని పేర్కొన్నారు. ఇతర సంఘాలకు కార్యాలయాలు కేటాయించిన తరహాలో తమ సంఘానికి కూడా సెంటనరీ కాలనీలో అనువైన క్వార్టర్ కేటాయించాలని కోరారు. కార్యాలయం అందుబాటులోకి వస్తే ఉద్యోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ లైజన్ అధికారి కన్నా కిషన్ కుమార్, ఐఈడీ మురళీకృష్ణ, ఏఎస్ఓ కోలా శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, క్లార్క్స్ వేణుగోపాలు, షరీఫ్, సుమన్, సంఘ నాయకులు బత్తుల రమేష్, ఈసంపల్లి రమేష్, మండా సురేష్, ఉయ్యాల కుమార్, అల్లం తిరుపతి, రౌతు రమేష్, బుద్దే ఉదయ్, సైండ్ల సత్యనారాయణ, గోగుల విద్యాసాగర్, బుడిగే క్రాంతి, కొమ్ము వేణుగోపాల్, పెద్ది స్వామి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారం
రైస్ మిల్ యజమాని అరెస్ట్



- కోళ్ల ఫారాలకు కిలో రూ.30 చొప్పున విక్రయం
- గతంలోనూ రూ.4.16 కోట్ల ధాన్యం దుర్వినియోగం కేసులో నిందితుడు

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్న రైస్ మిల్ యజమానిని వీణవంక పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 5న కోరుకల్ గ్రామంలోని వాసవి ఎంటర్‌ప్రైజెస్ వద్ద హైదరాబాద్‌కు చెందిన ఈ.టి.ఎఫ్ అధికారులు తనిఖీలు నిర్వహించగా, అశోక్ లేలాండ్ వాహనం (ఏపీ-09-టిఏ-9411)లో అక్రమంగా తరలిస్తున్న 23.80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వాహన డ్రైవర్ కుర్ర తిరుపతి వివిధ గ్రామాల నుంచి కిలో రూ.20 చొప్పున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, వాసవి రైస్ మిల్ యజమాని నార్ల వెంకటేశ్వర్లుకు కిలో రూ.25 చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. సదరు యజమాని ఆ బియ్యాన్ని కోళ్ల ఫారాలకు కిలో రూ.30 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

ఈ కేసులో నిందితుడైన నార్ల వెంకటేశ్వర్లును నవంబర్ 13న వీణవంక పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కాగా, గతంలోనూ ప్రభుత్వానికి చెందిన 12,914.83 క్వింటాళ్ల ధాన్యాన్ని దుర్వినియోగం చేసి, రూ.4,16,83,097 మేర మోసానికి పాల్పడిన కేసులో ఇతడు నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు.

మొగుళ్లపల్లిలో చేయూత పింఛన్లు పంపిణీ



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు 572 మంది నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అదేవిధంగా 41 మంది లబ్ధిదారులకు సీఏంఆర్ఎఫ్ చెక్కులు, 39 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే హామీని త్వరలో అమలు చేస్తామన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జిల్లా,మండల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శిలాఫలకానికే పరిమితమైన రూ.22 కోట్ల రోడ్డు!

- 246 రోజులైనా పలుగుల రోడ్డుకు పట్టని మోక్షం
- మంత్రి శంకుస్థాపన చేసి వదిలేశారా?
- పనులు ప్రారంభించాలంటూ బీఆర్ఎస్ పాదయాత్ర.. ప్రభుత్వానికి హెచ్చరిక



మహాదేవపూర్ జోర్దార్ ప్రతినిధి:శంకుస్థాపనల ఆర్భాటం కనిపిస్తోంది.. శిలాఫలకాలు దర్శనమిస్తున్నాయి.. కానీ ప్రజలకు అవసరమైన రహదారి మాత్రం అందుబాటులోకి రావడం లేదు. రూ.22 కోట్ల నిధులతో నిర్మించాల్సిన పలుగుల--కుంట్లం రహదారి పనులు నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంపై రాజకీయ దుమారం రేగుతోంది. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు.

శంకుస్థాపనకే ఎనిమిది నెలలు.. పనుల ఊసేది?

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 2026 మార్చి 13న కాళేశ్వరంలో పలుగుల రహదారి నిర్మాణానికి రూ.22 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు.సుమారు ఏడు కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన ఈ రహదారికి శంకుస్థాపన చేసి 246 రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు ఏర్పాటు చేయడంలో చూపిన ఉత్సాహం, ప్రజలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. పలుగుల--కుంట్లం రహదారి దుస్థితితో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై గొప్పలు చెప్పుకోవడం కాకుండా, ఇప్పటికే నిధులు మంజూరై శంకుస్థాపన జరిగిన పనులను పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి పనులు ప్రారంభించకుండా కాలయాపన చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

ప్రభుత్వాన్ని మేల్కొల్పేందుకే పాదయాత్ర

నిద్రాణంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక మంత్రి శ్రీధర్ బాబును మేల్కొల్పేందుకే పాదయాత్ర చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. పలుగుల--కుంట్లం రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీపతి బాపు, కేదారి గీత, పలుగుల మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్, మాజీ సర్పంచ్ మానేం లస్మయ్య, అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ సమ్మయ్య, పవన్, నిట్టూరి మహేష్, అడుప సమ్మయ్య, కొట్టే రవి, సుంకే మధు, ఇమ్మడిశెట్టి రాజేందర్, మురుకుట్ల రాజు, కుంట్లం రాజేందర్, వెన్నంపల్లి మహేష్, మెరుగు శేఖర్, చితకుంట్ల సతీష్, రాజశేఖర్, ఇస్తీయాక్, అన్వర్ ఖాన్, దుర్గం విక్రమ్, లింగాల కోటయ్య, ప్రభు కుమార్, కడారి రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ప్రజల ప్రశ్న ఒక్కటే.. రూ.22 కోట్ల రోడ్డు ఎప్పుడు పూర్తవుతుంది? శంకుస్థాపనలతో సరిపెడతారా? లేక పనులు ప్రారంభించి ప్రజలకు రహదారి సౌకర్యం కల్పిస్తారా? అన్నది ఇప్పుడు పలుగుల, కుంట్లం గ్రామాల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసే నిర్ణయాన్ని, ప్రభుత్వం వెంటనే మానుకోవాలి

- కరువు పరిస్థితుల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అమలు చేయాలి.
- విద్యాసంస్థల ఫీజుల భారాన్ని ప్రభుత్వమే భరించాలి.
- టీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసే నిర్ణయాన్ని, ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రస్తుతం ఉన్న కరువు పరిస్థితుల్లో ప్రైవేట్ విద్యా సంస్థల్లోనూ ఉచిత విద్య అమలు చేయాలనీ, ఫీజుల భారాన్ని ప్రభుత్వమే భరించాలనీ, టీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,ప్రపంచం విద్యారంగంలో వినూత్న ఆవిష్కరణలతో ముందుకు సాగుతుంటే, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటోందనీ,

ఇంటర్మీడియేట్ విద్యను రద్దుచేసి సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనను తెలంగాణ రక్షణ సేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.

ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మార్చాలంటే దానిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాలనీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ప్రభుత్వ నిర్ణయం వేలాది జూనియర్ కాలేజీల భవిష్యత్తుతో పాటు, లక్షలాది మంది విద్యార్థుల విద్యా అవకాశాలను ప్రభావితం చేసేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తల్లితండ్రులు పిల్లల స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని,ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఉచిత విద్యను అమలు చేయాలని..ఫీజు భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే భరించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాల బీభత్సం
22 నెలల్లో 2,200 ప్రమాదాలు!



భూపాలపల్లి,జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. జీవీకే ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ సేవల గణాంకాల ప్రకారం 2025 జనవరి నుంచి 2026 అక్టోబర్ వరకు జిల్లాలో 2,200 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వీటిలో 2025లో 1,175, 2026 జనవరి నుంచి అక్టోబర్ వరకు 1,025 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించక పోవడం, సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని 108 జిల్లా మేనేజర్ రాజు నాయక్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదం జరిగిన వెంటనే 108కు కాల్ చేసి బాధితులకు సకాలంలో వైద్యసేవలు అందించాలని ఆయన సూచించారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



- కలెక్టర్ సత్య శారద

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:బాలలందరికీ సమాన అవకాశాలు కల్పించి, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలోని సంజీవని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న బాలల వారోత్సవాలను శనివారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించాలని సూచించారు. బాలలతో కలిసి కోకో, కబడ్డీ, వ్యాసరచన, లెమన్ స్పూన్ పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి, డీసీపీఓ కళ్యాణి, అధికారులు, సంజీవని ఆశ్రమం నిర్వాహకులు, బాలలు పాల్గొన్నారు

రామగిరి మహేష్ కుమార్‌ను
అభినందించిన మందకృష్ణ మాదిగ



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఫిషరీస్ యూనివర్సిటీలో ఫిషరీస్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ (పీ,హెచ్, డి) పట్టా పొందిన, బెల్లంపల్లి పట్టణ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు డాక్టర్ రామగిరి మహేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మంద కృష్ణ మాదిగ,ను శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించడంతో ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ,దళిత సమాజం కేవలం సామాజిక న్యాయం కోసమే కాకుండా, విద్య, ఉద్యోగ, పరిశోధన, విజ్ఞాన శాస్త్రం, పరిపాలన, అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థానాలను అధిరోహించాలనీ, ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ వంటి ప్రతిష్ఠాత్మక పట్టాలను సాధించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలనీ, ప్రతి ఒక్కరిలో విద్య పట్ల ఆసక్తి, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదల పెరగాలని ఆకాంక్షించారు.

మహేష్ కుమార్ సాధించిన ఈ విద్యా విజయం వ్యక్తిగత విజయానికే పరిమితం కాకుండా, బెల్లంపల్లి ప్రాంతానికి, యువతకు, ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించాలని కలలు కనే దళిత విద్యార్థులు మహేష్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాతరి స్వామి, రత్నం ఐలయ్య, చంద్రశేఖర్, మచ్చ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు
వందరోజుల ప్రచార కరపత్రం విడుదల



టేకుమట్ల, జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలంలో బాల్యవివాహాల నిర్మూలనకు చేపట్టిన వందరోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించిన అవగాహన కరపత్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విడుదల చేశారు. మండల సోషల్ మొబిలైజర్ బోయిని శ్రీజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంతో పాటు బాలల హక్కులు, భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

గుర్రంకొండ ఎస్సీ హాస్టల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

● రిడో సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



(అన్నమయ్య జిల్లా జోర్దార్ ప్రతినిధి గాజుల శ్రీను) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రిడో సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో (హాస్టల్) శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న 17 మంది విద్యార్థులకు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ రచించిన 'కమ్యూనికేషన్ స్కిల్స్' పుస్తకాలను సంస్థ ప్రతినిధులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శంకరప్ప మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. వీటి ప్రాముఖ్యతను గుర్తించి పదవ తరగతి విద్యార్థులకు విలువైన పుస్తకాలను అందించిన రిడో సేవా సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ పుస్తకాలు విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికకు ఒక దిక్సూచిలా ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం సంస్థ సభ్యుడు ఉప్పు శ్రీనివాసులు, వాలంటీర్ ఎండీ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇప్పటి నుండే మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులందరికీ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వాచ్‌మెన్ మొయినుద్దీన్, కుక్ వెంకటరమణ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవచైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఉన్నటువంటి నవ చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రామ్ మధు , నారాయణ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల వర్షం కురిపించారు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో అలరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి పిల్లలే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు వారిలోని సృజనాత్మక తను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు బాలల హక్కులు, విద్య, క్రమశిక్షణ మంచి అలవాట్ల ప్రాధాన్యతను వివరించారు నేటి బాలలే రేపటి పౌరులు అని వారి ముఖాల్లో చిరునవ్వులు విరబూయడం విద్యార్థుల కలలకు సహకారం అందించడం ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందించడం సమాజంలోని ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు నవంబర్ 14న పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నెహ్రూ బాలలపట్ల చూపిన ప్రేమను వారి అభ్యున్నత కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూ విద్యార్థులకు వివరించారు బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో అమూల్యమైన దశ అని అన్నారు పిల్లల్లో సృజనాత్మకత ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించడంలో మా సర్వదా కృషి చేస్తూ ఉన్నామని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రత్నకుమార్ (28) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై ముప్పు సురేష్ తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా 2026 ఆగస్టు 5న ఇంటి నుంచి వెళ్లిన అతడు తిరిగి రాకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు గాలిస్తున్నారు.అదృశ్యమైన యువకుడు 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు, చామనఛాయ కలిగి ఉంటాడని, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు లేత నీలం రంగు జీన్స్ ప్యాంటు, తెలుపు రంగు షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ (8712658126)కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ఎమ్మెల్యే పర్యటన వేళ

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



టేకుమట్ల, జోర్దార్ ప్రతినిధి:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టేకుమట్ల మండల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఆసరా పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,00,116 నగదుతో పాటు తులం బంగారం ఇవ్వాలనే ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు నాయకులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా? అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరని, హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, బండెల నరేష్, పోత నవేణి ఐలయ్య, పింగిలి వెంకటేశ్వరరెడ్డి, ఉద్దమారి మహేష్, మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, పొన్నం చంద్రయ్య, గజ్జి రమేష్, సముద్రాల మొండయ్య, సాద మహేందర్, గువ్వాడి శివ, పోతన వేణి అరుణ్ కుమార్, రేణుకుంట్ల సుమన్, చెలకాని రాకేష్, వసంతరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



టేకుమట్ల, జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టేకుమట్ల మండల బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

అశోక్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు ఇచ్చే కానుకను 50 వేలకు పెంచి,పండుగకు ముందే ఇవ్వాలి

● బెల్లంపల్లి మండల చర్చిల పాస్టర్ల విజ్ఞప్తి.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా, చర్చిలకు కానుకగా ఇచ్చే 30 వేల రూపాయలు సరిపోవడంలేదని, వాటిని 50 రూపాయల రూపాయలకు పెంచి పండుగ అనంతరం కాకుండా పండుగకు ముందే ఇవ్వాలని, బెల్లంపల్లి మండల వివిధ చర్చిలకు చెందిన పలువురు పాస్టర్లు విజ్ఞప్తి చేశారు.

శనివారం బెల్లంపల్లి మండలం బేతేస్తా, పెంతకొస్తూ, ప్రార్థన మందిరాల, పాస్టర్లు నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీలో నిర్వహించిన పాస్టర్స్ సమావేశంలో, మంచిర్యాల డిస్ట్రిక్ట్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎండియుపిఎఫ్) బెల్లంపల్లి నియోజకవర్గము ఇన్చార్జి పాస్టర్ కెవి స్టాలిన్, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత సంవత్సరము రాష్ట్ర వ్యాప్తంగా చర్చిలకు క్రిస్మస్ కానుకగా వైట్ వాష్, లైటింగ్ డెకరేషన్, వంటి పనులకు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 30 వేల రూపాయలుగా నిర్ణయించి, నియోజకవర్గానికి 50 చర్చిలకు పండుగ అనంతరం జనవరిలో ఇచ్చారని, ఈ సంవత్సరము, 30 వేల రూపాయలను 50 వేల రూపాయలకు పెంచి, నియోజకవర్గానికి 70 చర్చిలకు నవంబరు 25 లోపే ఇస్తే, డిసెంబర్ లో జరిగే క్రిస్మస్ పండుగను రాష్ట్రంలో వున్న క్రైస్తవులందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారని, ముఖ్యమంత్రికి, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గం కమిటీ, ప్రెసిడెంట్ చిరంజీవి, స్వామి జాకబ్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, శంకర్ స్వామి, దాసు, పుల్లయ్య, ప్రకాష్, లూకా, పులకేశి, పీటర్ బాబు, డేవిడ్, వసంత్ కుమార్, కాలేబు, తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

మధుమేహం, రక్తపోటు, జబ్బులను వెంటనే గుర్తించి, వైద్య సహాయం పొందాలి

● లైన్స్ క్లబ్ ప్రతినిధుల విజ్ఞప్తి.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మధుమేహం, రక్తపోటు వంటి లక్షణాలను ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకుంటూ వైద్య సహాయం పొందాలని,లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి జిల్లా 320+ రీజియన్ ప్రతినిధులు వివరించారు.

శనివారం ఉదయం స్థానిక కన్నాల బస్తి రైసింగ్ సన్ పాఠశాల ముందు ఉచిత మధుమేహ, రక్త పోటు (బీపీ) నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా స్థానిక ప్రజలకు మధుమేహం, రక్త పోటుకు సంబంధించిన వివరాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిబిరంలో 46 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించగా నలుగురికి వ్యాధి నిర్ధారణ జరిగిందని, 38 మంది మగవారికి పరీక్షలు నిర్వహించగా, ఆరుగురికి మధుమేహ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించామని, మరింత సమాచారం కోసం డాక్టర్లను సంప్రదించి వైద్యసహం సహాయం పొందాలని సూచించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో లయన్ మెరుగు ప్రభాకర్ అధ్యక్షులు, కార్యదర్శి ఈగ వెంకటస్వామి, పైడకుల రాజన్న, కాజ్జం రమేష్, తదితరులు హాజరై వైద్య కార్యక్రమాలు నిర్వహించారు.

జీతాల పెంపు కోసం మూడోరోజూ బతుకమ్మలతో నిరసన!

● ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ హెచ్చరిక

హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య, రోగుల సంరక్షణ, భద్రతా సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలకు పెంచాలని, కాంట్రాక్టు చట్టం ప్రకారం రావాల్సిన 23 సెలవులను అమలు చేయాలని, బోనస్ చట్టాన్ని వర్తింపజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను సక్రమంగా కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు మూడో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా శనివారం వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట కార్మికులు బతుకమ్మలు ఆడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బతుకమ్మల ద్వారా విజ్ఞప్తి చేశారు.

శ్రమ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి ఎదుట నిర్వహించిన బతుకమ్మ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిత్యం రోగులకు సేవలందిస్తూ, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, రోగుల సంరక్షణ, భద్రతా బాధ్యతలు నిర్వహిస్తున్న కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు.

హామీలకే పరిమితమైన వేతనాల పెంపు

గతంలో అనేక పర్యాయాలు ధర్నాలు, ఆందోళనలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేదని నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచుతామని పలుమార్లు హామీలు ఇచ్చిన ప్రభుత్వం నేటికీ వాటిని అమలు చేయకపోవడం కార్మికులను నిరాశకు గురిచేస్తోందన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచడంతో పాటు చట్టబద్ధంగా రావాల్సిన సెలవులు, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ ప్రయోజనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

28 తర్వాత నిరవధిక సమ్మెకు హెచ్చరిక

ఈ నెల 28వ తేదీ తర్వాత కూడా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని నరసింహ స్పష్టం చేశారు. సమ్మె కారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఏ. పార్వతితో పాటు ఆసుపత్రి శాఖ నాయకులు లక్ష్మి, జ్యోతి, స్వప్న, ఎం. స్వప్న, ప్రకాష్, రాజేష్, గణేష్, మంజుల, కిష్టమ్మ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో సంస్కరణలకు జాతీయ విధాన ప్రతిపాదన



కామారెడ్డి,జోర్దార్ ప్రతినిధి:ఫార్మసీ రంగంలో సంస్కరణలు, ఔషధ భద్రత, రోగుల సంక్షేమమే లక్ష్యంగా సీనియర్ ఫార్మసిస్ట్, పబ్లిక్ హెల్త్ యాక్టివిస్ట్ ప్రవీణ్ బొమ్మెర రూపొందించిన నేషనల్ పబ్లిక్ హెల్త్ పాలసీ ప్రతిపాదనను హైదరాబాద్‌లో తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడికి, టీజీసేఫ్ డ్రగ్స్ వింగ్ డైరెక్టర్‌కు అందజేశారు.

ఈ ప్రతిపాదనలో రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల ప్రత్యక్ష సేవలు, ప్రిస్క్రిప్షన్ వెరిఫికేషన్, మందుల పంపిణీ రికార్డుల నిర్వహణ, యాంటీ బయాటిక్స్ దుర్వినియోగ నివారణ, డిజిటల్ డిస్పెన్సింగ్ వ్యవస్థ వంటి అంశాలను పొందుపరిచారు. ఈ విధానాన్ని పరిశీలించి తెలంగాణలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఫార్మసిస్ట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెరతో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:హైదరాబాద్ హైటెక్ సిటీలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన భారత సమ్మిట్ కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అక్కడే ఉన్నారు.

అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు.

సన్న బియ్యం పేరుతో దొడ్డు బియ్యం దందా!

● రూ.500 బోనస్‌కు మిల్లర్ల గండి.. అధికారుల పాత్రపై అనుమానాలు

● కరీంనగర్‌లో బడా మిల్లర్ల అక్రమాలపై పూర్తిస్థాయి సీఐడీ విచారణ జరపాలి: సామాజిక కార్యకర్త మల్లికార్జున్

కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటిస్తే.. ఆ పథకం ప్రయోజనాలు రైతులకు అందకుండా కొందరు బడా రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సన్న ధాన్యం పేరుతో ప్రభుత్వానికి దొడ్డు బియ్యం సరఫరా చేస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని సామాజిక కార్యకర్త మల్లికార్జున్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి సీఐడీ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

మార్కెట్లో సన్న ధాన్యం.. ప్రభుత్వానికి దొడ్డు బియ్యం!

2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు అప్పగించాల్సిన సన్న ధాన్యాన్ని కొందరు మిల్లర్లు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని మల్లికార్జున్ ఆరోపించారు. సన్న ధాన్యాన్ని మార్కెట్లో క్వింటాలుకు రూ.3,500 వరకు విక్రయించి, దాని స్థానంలో నాసిరకం దొడ్డు బియ్యాన్ని 'ఏ-గ్రేడ్' పేరుతో భారత ఆహార సంస్థకు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వానికి అందాల్సిన సన్న బియ్యం పక్కదారి పడటంతో పాటు ప్రజాధనానికి భారీ నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

రికార్డుల్లో సన్న బియ్యం.. గోదాముల్లో దొడ్డు బియ్యం!

మిల్లుల రికార్డుల్లో మాత్రం సన్న బియ్యాన్ని ప్రభుత్వానికి, భారత ఆహార సంస్థకు అప్పగించినట్లు లెక్కలు చూపుతున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవంగా సరఫరా చేసిన బియ్యం నాణ్యత, రకం, పరిమాణంపై సమగ్ర తనిఖీలు నిర్వహిస్తే అసలు వ్యవహారం బయటపడుతుందని అన్నారు. కొన్ని మిల్లులు అవసరమైన చెల్లింపు పత్రాలు కూడా లేకుండానే 'ఏ-గ్రేడ్' కింద సన్న బియ్యం అప్పగించినట్లు లెక్కలు చూపుతున్నాయనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో అధికారుల పాత్రపైనా విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

చిన్న మిల్లర్లపై కేసులు.. బడా మిల్లర్ల సంగతేంటి?

జిల్లావ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ బియ్యం తీసుకున్న పలువురు మిల్లర్లు ఈ వ్యవహారంలో భాగస్వాములుగా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని మల్లికార్జున్ పేర్కొన్నారు. అయితే, విచారణ పేరుతో కొందరు చిన్న మిల్లర్లపై మాత్రమే సీఐడీ కేసులు నమోదు చేసి, పెద్ద మిల్లర్లను వదిలేశారనే చర్చ మిల్లర్ల వర్గాల్లో జరుగుతోందని తెలిపారు. అసలు అక్రమాలకు పాల్పడినవారు ఎవరైనా సరే, రాజకీయ లేదా ఆర్థిక పలుకుబడితో సంబంధం లేకుండా విచారణ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

బోనస్ సొమ్ము దుర్వినియోగమైతే బాధ్యులెవరు?

రైతులకు అందించాల్సిన రూ.500 బోనస్ పథకం లక్ష్యం దెబ్బతినేలా అక్రమాలు జరిగాయనే ఆరోపణలు తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల రికార్డులు, ధాన్యం నిల్వలు, బియ్యం సరఫరా వివరాలు, నాణ్యతా పరీక్షల నివేదికలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని కోరారు. కేవలం నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టకుండా పూర్తిస్థాయి సీఐడీ విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు.

నష్టాన్ని అక్రమార్కుల నుంచే రికవరీ చేయాలి

ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని లెక్కగట్టి, అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయిన మిల్లర్ల నుంచే ప్రతి పైసా వసూలు చేయాలని మల్లికార్జున్ డిమాండ్ చేశారు. కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులు, వారికి సహకరించిన అధికారుల పాత్రను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రకటించిన బోనస్ పథకం దుర్వినియోగం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

సామాజికన్యాయ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకం

● తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కమీషన్ ముఖ్య కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)80 ఏండ్ల స్వాతంత్ర దేశంలో నేటికి ఆయా సమూహాల మధ్య అసమానతలు కొనసాగుతున్నాయని, ప్రత్యేకించి కన్న తల్లితండ్రులను నిర్లక్ష్యం చేయడం, వారి ఆస్తిని లాక్కొని ఇంటి నుండి గెంటి వేస్తూ అసమానతలు పెంచుతున్నారని సమాజంలోని సకల అసమానతలను తొలగించడంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కమీషన్ ముఖ్య కమీషనర్ జస్టిస్ ఈద తిరుమల దేవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కేంద్రం హంటర్ రోడ్ లోని 'డి' కన్వెన్షన్ లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో గౌరవంగా జీవించే హక్కు కూడా ఉందని, అన్ని ఉండి ఇంటి నుండి గెంటి వేయబడుతున్న వృద్ధుల గూర్చి మాట్లాడి వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు అకాడమి చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపి సమానత్వ సమాజ నిర్మాణంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో న్యాయవాదుల కీలకపాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా న్యాయవాదులు త్యాగపూరిత పోరాటం చేశారని నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక న్యాయ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించడం ఆనందపడాల్సిన విషయమని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మెజార్టీ ప్రజలైన బహుజన వర్గాల హక్కులను సాధించి వారి వాటా సాధించడంలో న్యాయవాదులు అవసరముందని అన్నారు. అంబేద్కర్ న్యాయవాది కాబట్టే అణగారిన ప్రజలకు ఎన్నో హక్కులను రాజ్యాంగంలో పొందుపర్చారని ఆ హక్కులను సాధించడం కోసం న్యాయ బద్ధంగా పోరాటం చేయడంతో పాటు అణగారిన వర్గాల ఐక్యతతో రాజకీయ అధికారం సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ జాతీయ కార్యని ర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామ గ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు. బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో గౌరవ అతిథులుగా హనుమకొండ జిల్లా జడ్జిలు ఎం.ఆర్. సునీత వరంగల్ మొదటి అదనపు జిల్లా జడ్జి మైత్రేయి మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి లా చదివిన వారికి జీవితంలో సెటిల్ కావడం కష్టంగా ఉందని అన్నారు.

ప్రారంభ సెషన్ అనంతరం నాలుగు సెషన్లల్లో సదస్సు వైభవంగా జరిగింది. 79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం - బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం - లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ఉపన్యాసాలు ఇచ్చారు. వీరితో పాటు మెటుపల్లి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ రాజారాం, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్, బ్యాంసెఫ్ నాయకులు ఎ సంతోష్ కుమార్, ఐ ఎల్ పి ఎ నాయకులు తిప్పన డాంగే, తీగల జీవన్ గౌడ్, వి.ఎం. కృష్ణారెడ్డి, అనంత ఆంజనేయులు, భానుప్రియ, చిల్ల రమేష్, టి. డేవిడ్, మహమ్మద్ ముధసిర్ అహ్మద్, వెంకటయ్య ముదిరాజ్ తదితర మేధావులు హాజరై సందేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ ప్రారంభోపన్యాసం ఇవ్వగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ వందన సమర్పణ చేశాడు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఐ ఎల్ పి ఎ నాయకులు జన్ను పద్మ, సామ హేమలత,

లక్కినేని సత్యనారాయణ, మామిడాల సత్యనారాయణ, వల్లపు మధుసూదన్, బండి మొగిలి, భుజంగరావు, సిద్ధిరాములు, పులిగిల్ల భిక్షపతి, విలాసాగరం సురేందర్ గౌడ్, చింత సాంబశివరావు,

పూసపల్లి శ్రీనివాస్, అవులూరి సత్యనారాయణ, రంగోజు భిక్షపతి, తల్లమల్ల హస్సేన్, గోపికృష్ణ, పూస మల్లేష్, ఎగ్గడి సుందర్ రామ్, మనీశ్వరి, బద్రు నాయక్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కరోనా కొత్త వేరియెంట్ పీజే.2.1 వేగంగా వ్యాప్తి.. ప్రమాదకరమైనదా..?



కరోనా వైరస్ మరో కొత్త రూపంలో ప్రపంచం లోని పలు దేశాల్లో వ్యాపిస్తోంది. పీజే.2.1గా పిలుస్తున్న ఈ కొత్త వేరియంట్‌ను ఈ ఏడాది మే నెలలో కెనడాలో తొలిసారిగా గుర్తించారు. ఆ తర్వాత అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తోపాటు ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లోనూ దీని ఉనికిని గుర్తించారు. ఈ వేరియంట్ వల్ల మరోసారి కరోనా కేసులు పెరిగే అవకాశం ఉందా? ఇప్పటికే తీసుకున్న టీకాలు, శరీరంలోని రోగనిరోధక శక్తి దీనిపై ఎంతవరకు పనిచేస్తాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ప్రస్తుత పరిశోధనల ప్రకారం ఈ వేరియంట్ గతంలో వ్యాప్తి చెందిన రకాల కంటే తీవ్రమైన అనారోగ్యాన్ని కలిగిస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

దీని స్పైక్ ప్రొటీన్‌లో అనేక జన్యు మార్పులు ఉన్నప్పటికీ, టీకాల ద్వారా ఏర్పడిన రోగనిరోధక శక్తిని తప్పించుకునే సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు పరిశోధకులు గుర్తించలేదు.

ఏంటీ పీజే.2.1 కోవిడ్ వేరియెంట్..?

పీజే.2.1 అనేది కోవిడ్‌కు కారణమయ్యే సార్స్-కోవ్-2 వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. సాధారణంగా వైరస్‌లో మార్పులు క్రమంగా చోటుచేసుకుంటాయి. కానీ ఈ వేరియంట్‌లో ఒకేసారి అనేక జన్యు మార్పులు కనిపించడంతో పరిశోధకులు దీన్ని ప్రత్యేక రకంగా పేర్కొంటున్నారు. ఈ ఏడాది మే 2న కెనడాలోని అంటారియోలో దీన్ని తొలిసారిగా గుర్తించారు. ఆ తర్వాత కెనడాలోని ఇతర ప్రాంతాలు, అమెరికాలోని పలు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి. సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, స్పెయిన్ వంటి దేశాల్లో కూడా దీని ఉనికిని గుర్తించారు. అంటారియోలో సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 17 వరకు సేకరించిన కరోనా నమూనాల్లో 25.2 శాతం ఈ వేరియంట్‌కు చెందినవే. అంతకుముందు నాలుగు వారాల్లో ఈ సంఖ్య 16.9 శాతంగా ఉంది.

పరిశోధనల ప్రకారం, ఈ వైరస్ మానవ కణాల ఉపరితలంపై ఉండే ఏసీఈ2 గ్రాహకంతో మరింత సమర్థవంతంగా అనుసంధానమవుతోంది. ఈ లక్షణం వైరస్ కణాల్లోకి ప్రవేశించడానికి సహాయపడుతుంది. అయితే టీకా తీసుకున్నవారిలో ఏర్పడిన ప్రతిరక్షకాలను తప్పించుకునే సామర్థ్యం ఇతర వేరియంట్లతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా లేదని ప్రయోగశాల పరీక్షల్లో తేలింది. ఎలోపీ.8.1కు అనుగుణంగా రూపొందించిన టీకా తీసుకున్నవారిలో ఏర్పడిన ప్రతిరక్షకాలు కూడా ఈ వేరియంట్‌ను నిరోధించగలిగాయి.

లక్షణాలు ఎలా ఉంటాయి..?

ఈ వేరియంట్‌కు ప్రత్యేకమైన లక్షణాలను ఇప్పటివరకు గుర్తించలేదు. జ్వరం, చలి, దగ్గు, గొంతునొప్పి, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట వంటి సాధారణ కోవిడ్ లక్షణాలే కనిపిస్తాయి. కొందరిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జీర్ణ సంబంధిత సమస్యలు, వాసన లేదా రుచి తెలుసుకునే సామర్థ్యంలో మార్పులు కూడా ఉంటాయి. ఈ లక్షణాలు సాధారణ జలుబు, కాలానుగుణంగా వచ్చే ఫ్లూ వ్యాధి లక్షణాలతో పోలి ఉంటాయి. అందువల్ల లక్షణాలను బట్టి మాత్రమే ఏ వ్యాధి సోకిందో నిర్ధారించడం సాధ్యం కాదు. అవసరమైనప్పుడు పరీక్షలు చేయించుకోవాలి. వైరస్ ఏ రకానికి చెందిందో తెలుసుకోవడానికి జన్యు క్రమ విశ్లేషణ చేస్తారు. పీజే.2.1 వల్ల ఆసుపత్రుల్లో చేరికలు, మరణాలు పెరుగుతాయని ఇప్పటివరకు ఆధారాలు లేవు. వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, మధుమేహం, గుండె జబ్బులు, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు మాత్రం కోవిడ్ తీవ్రతకు గురయ్యే ప్రమాదంలో ఉంటారు.

ఆందోళన చెందాలా..?

ఈ కొత్త వేరియంట్ వ్యాప్తిని గమనించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రజలు భయపడాల్సిన పరిస్థితి లేదని పరిశోధకులు సూచిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గత జూలైలో విడుదల చేసిన చివరి జాబితాలో పీజే.2.1ను ప్రత్యేకంగా పర్యవేక్షించాల్సిన లేదా ఆసక్తికరమైన వేరియంట్లలో చేర్చలేదు.

కోవిడ్ టీకాలు తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరడం, మరణాల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇప్పటికీ ముఖ్యమైనవే. అయితే ఈ కొత్త వేరియంట్‌పై టీకాల ప్రభావం నిజ జీవిత పరిస్థితుల్లో ఎంతవరకు ఉంటుందో మరిన్ని పరిశోధనలు అవసరం. భారత్‌లోనూ కరోనా వైరస్ జన్యు మార్పులను గుర్తించేందుకు భారత సార్స్-కోవ్-2 జన్యు పరిశోధన సమూహ్య నిఘా కొనసాగిస్తోంది. అయితే పీజే.2.1 ను భారత్‌లో గుర్తించారా లేదా అనే విషయంపై ప్రస్తుతం స్పష్టమైన సమాచారం లేదు. వైరస్ కొత్త రూపాలు పుట్టుకొస్తున్న నేపథ్యంలో జన్యు పర్యవేక్షణ,

అవసరమైన పరీక్షలు, ప్రమాదంలో ఉన్నవారికి టీకాలు వేయించడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు

ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి

ఏం జాగ్రత్తలు పాటించాలి..?

పండుగలు, వేడుకల సమయంలో పెద్ద మొత్తంలో వంటకాలు తయారు చేయడం, వాటిని ఎక్కువసేపు బయట ఉంచడం వల్ల ఆహారం కలుషితమై ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ముందురోజే అన్నం, పప్పు వండడం, పనీర్ కూరలను ఎక్కువసేపు బయట ఉంచడం, పాలతో చేసిన స్వీట్లను సరైన విధంగా భద్రపరచకపోవడం, విందుల్లో వండిన పదార్థాలను గంటల తరబడి టేబుళ్లపై ఉంచడం వల్ల బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఫలితంగా వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. సాధారణంగా ఇలాంటి లక్షణాలు ఒకటి రెండు రోజుల్లో తగ్గిపోతాయి. అయితే కొన్ని లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా అదే రోజు వైద్యులను సంప్రదించాలి. ఆహారం తీసుకున్న ఒకటి నుంచి ఆరు గంటల్లోనే వాంతులు, కడుపునొప్పి మొదలైతే ఆహారంలో ముందుగానే ఏర్పడిన విషపదార్థాల వల్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. ఎనిమిది నుంచి 72 గంటల తర్వాత లక్షణాలు కనిపిస్తే సాల్మొనెల్లా, షిగెల్లా, క్యాంపిలోబాక్టర్, ఈ-కోలి వంటి బ్యాక్టీరియాలు కారణమయ్యే అవకాశం ఉంటుంది.



ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..

మలంలో రక్తం కనిపించడం, నల్లగా తారులా విసర్జన కావడం, విరేచనాలతోపాటు 38.5 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ జ్వరం రావడం ప్రమాద సంకేతాలు. ఇలాంటి సందర్భాల్లో మల పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా తీసుకోవాలి.

వైద్యుల సూచన లేకుండా విరేచనాలను అరికట్టే మందులు వాడకూడదు. ఫుడ్ పాయిజనింగ్‌లో ప్రధాన ప్రమాదం శరీరంలో నీరు, లవణాలు తగ్గిపోవడం.

మూత్రం ముదురు రంగులో రావడం, రోజుకు మూడుసార్ల కంటే తక్కువగా మూత్ర విసర్జన జరగడం, నాలుక పొడిబారడం, నిలబడినప్పుడు తల తిరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, కళ్లు లోపలికి పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్జలీకరణంగా భావించాలి. ఓఆర్ఎస్‌ను ప్రతి విరేచనం తర్వాత కొద్దికొద్దిగా తాగడం ద్వారా కోల్పోయిన నీరు, లవణాలను భర్తీ చేయవచ్చు. ఆరు గంటల పాటు ఓఆర్ఎస్ కూడా కడుపులో నిలవకుండా వాంతులు అవుతుంటే ఆసుపత్రిలో సెలైన్ ద్వారా ద్రవాలు అందించాల్సి వస్తుంది. పిల్లలు, 65 ఏళ్లు పైబడినవారిలో దాహం గుర్తించే సామర్థ్యం తక్కువగా ఉండడంతో మరింత అప్రమత్తంగా ఉండాలి.

అత్యవసర వైద్య సహాయం ఎప్పుడు అవసరం అంటే..

కొన్ని అరుదైన లక్షణాలు అత్యవసర వైద్య సహాయం అవసరమని సూచిస్తాయి. కళ్లకు రెండుగా కనిపించడం, కనురెప్పలు వాలిపోవడం, మాట తడబడడం, మింగడంలో ఇబ్బంది, చేతులు కాళ్లలో బలహీనత వంటి లక్షణాలు కలుషిత ఆహారంలోని కొన్ని విషపదార్థాల వల్ల వస్తాయి. నోటి చుట్టూ తిమ్మిరిగా అనిపించినా వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.

సాధారణంగా ఫుడ్ పాయిజనింగ్ వల్ల వచ్చే కడుపునొప్పి కొంతసేపు వచ్చి తగ్గుతుంది. కానీ నొప్పి నిరంతరంగా ఉండడం, ముఖ్యంగా కుడివైపు కింది పొత్తికడుపులో ఎక్కువ కావడం, పొట్ట గట్టిగా మారడం వంటి లక్షణాలు ఇతర తీవ్రమైన సమస్యలకు సంకేతాలు అవుతాయి. 24 గంటలకు మించి వాంతులు, మూడు రోజులకు మించి విరేచనాలు కొనసాగినా, రెండో రోజు జ్వరం పెరిగినా వైద్య పరీక్షలు అవసరం. రక్తంతో కూడిన విరేచనాల తర్వాత చిన్నారుల్లో మూత్రం తగ్గడం, ముఖం వాపు, పాలిపోయినట్లు కనిపించడం వంటి లక్షణాలు మూత్రపిండాల సమస్యను సూచిస్తాయి.

మధుమేహం ఉన్నవారిలో ద్రవాలు తగ్గడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి. ఇన్సులిన్ లేదా ఇతర మందులు వాడేవారు వైద్యుల సలహా లేకుండా మోతాదులను మార్చకూడదు. గర్భిణులు, పిల్లలు, మూత్రపిండాలు లేదా కాలేయ సమస్యలు ఉన్నవారు స్వల్ప లక్షణాలు కనిపించినా ముందుగానే వైద్యులను సంప్రదించాలి.

ముందు జాగ్రత్తలు తప్పనిసరి..

ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించడంలో ఆహారాన్ని సరైన విధంగా వండడం, నిల్వ చేయడం కీలకం. వండిన ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలి. వంట పూర్తయిన రెండు గంటల్లోపు ఫ్రిజ్‌లో పెట్టాలి. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు గంట లోపే చల్లబరచి భద్రపరచాలి. అన్నాన్ని పలుచని పాత్రల్లో త్వరగా చల్లబరిచి, అవసరమైనప్పుడు ఒక్కసారి మాత్రమే పూర్తిగా వేడిచేసి తినాలి. పాల స్వీట్లు, క్రీమ్‌తో చేసిన పదార్థాలను తప్పనిసరిగా ఫ్రిజ్‌లో ఉంచాలి. అపరిచిత దుకాణాల నుంచి స్వీట్లు కొనుగోలు చేసేటప్పుడు వాటి వాసన, రంగు, నాణ్యతను పరిశీలించాలి. ప్రతి వంట కానికి ప్రత్యేకమైన వడ్డించే స్పూన్లను ఉపయోగించడం, ఆహారాన్ని వడ్డించే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా బ్యాక్టీరియా వ్యాప్తిని తగ్గించవచ్చు.

పండుగ విందుల ఆనందం అనారోగ్యానికి దారితీయకుండా ఉండాలంటే ఆహార పరిశుభ్రతతోపాటు ప్రమాద సంకేతాలను గుర్తించి సమయానికి వైద్య సహాయం పొందడం ఎంతో ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు

స్వీట్లపై పైపూతగా ఉపయోగించే వెండి రేకులను తినకూడదా.. అసలు నిజం ఏమిటి..?

భారతీయ పండుగల వేడుకల్లో కాజు కట్లీ, లడ్డూలు, బర్ఫీలు, పేడాలు వంటి స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వీటిపై మెరిసేలా కనిపించే పలుచని వెండి పొరను చాందీ వర్క్ లేదా వెండి రేకు అంటారు.

ఇది స్వీట్లకు ఆకర్షణీయమైన రూపాన్ని అందించడంతోపాటు పండుగల సందడిని మరింత పెంచుతుంది. అయితే ఈ వెండి రేకుల తయారీలో గతంలో జంతు సంబంధిత పదార్థాలను ఉపయోగించేవారనే విషయం చాలామంది శాకాహారుల్లో సందేహాలు రేకెత్తించింది. స్వచ్ఛమైన వెండితో తయారయ్యే ఈ రేకులు వాసన, రుచి లేకుండా ఉంటాయి. ఇవి చాలా పలుచగా ఉండడంతో సులభంగా నలిగిపోయే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు.



ఎలా తయారు చేస్తారు..?

వెండి రేకుల తయారీలో మొదట స్వచ్ఛమైన వెండిని చిన్న ముక్కలుగా చేసి, ప్రత్యేక పద్ధతిలో పలుమార్లు దంచి పలుచని రేకులుగా తయారు చేస్తారు. ఒక్కో రేకు మందం ఒక మైక్రోమీటర్ కంటే తక్కువగా ఉంటుంది. సాధారణంగా 0.2 నుంచి 0.8 మైక్రోమీటర్ల మందంతో వీటిని తయారు చేస్తారు. అయితే సంప్రదాయ పద్ధతుల్లో వెండిని దంచేందుకు కాగితానికి బదులుగా ఎద్దుల పేగులు, ఆవు చర్మం వంటి జంతు సంబంధిత పదార్థాలను ఉపయోగించేవారు. వెండి రేకులు అతుక్కోకుండా వేరు చేయడానికి ఈ పదార్థాలు ఉపయోగపడేవి. దీంతో జంతు సంబంధిత పదార్థాల వినియోగం వల్ల వెండి పూత ఉన్న స్వీట్లను శాకాహారులు తినవచ్చా లేదా అనే సందేహం మొదలైంది. ముఖ్యంగా పండుగల సమయంలో పూర్తిగా శాకాహార వంటకాలనే అందించే కుటుంబాలు ఇలాంటి స్వీట్లకు దూరంగా ఉండేవి.

కేంద్రం ఏం చెబుతోంది..?

ఈ సమస్యపై వినియోగదారుల్లో అవగాహన పెరగడంతో భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ 2016 ఆగస్టులో కీలక నిబంధనలను తీసుకొచ్చింది. వెండి రేకుల తయారీలో ఏ దశలోనూ జంతు సంబంధిత పదార్థాలు లేదా వాటి ఉప ఉత్పత్తులను ఉపయోగించకూడదని స్పష్టం చేసింది.

అలాగే వెండి రేకుల మందం, స్వచ్ఛత, బరువుకు సంబంధించి ప్రమాణాలను నిర్దేశించింది. గతంలో వెండి రేకుల పేరుతో అల్యూమినియం వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించే సందర్భాలు ఉండడంతో ఈ నిబంధనలు ఆహార భద్రత పరంగా కూడా కీలకంగా మారాయి. ప్రస్తుతం చాలా తయారీ సంస్థలు యంత్రాల సహాయంతో, కాగితం లేదా ఇతర సురక్షితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగిస్తూ వెండి రేకులను తయారు చేస్తున్నాయి. కొన్ని సంస్థలు తమ ఉత్పత్తులకు శాకాహార ధ్రువీకరణ కూడా పొందుతున్నాయి.

జాగ్రత్తలు పాటించాలి..

వినియోగదారులు వెండి పూత ఉన్న స్వీట్లు కొనుగోలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం మంచిది. ప్యాకెట్లపై ఉన్న వివరాలను పరిశీలించి, వెండి రేకులకు శాకాహార ధ్రువీకరణ ఉందో లేదో తెలుసుకోవాలి. స్థానిక స్వీట్ దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు వెండి రేకుల తయారీ విధానం, వాటి మూలం గురించి దుకాణదారులను అడిగి తెలుసుకోవచ్చు.

స్పష్టమైన సమాచారం లభించని సందర్భాల్లో వెండి పూత లేని కాజు కట్లీ వంటి స్వీట్లను ఎంచుకోవచ్చు.

నిబంధనల అమలుతో వెండి రేకుల తయారీలో గణనీయమైన మార్పులు వచ్చినప్పటికీ, వినియోగదారులు నాణ్యత, స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండడం అవసరం.

పండుగల సమయంలో స్వీట్లు కొనుగోలు చేసేటప్పుడు రుచి, ఆకర్షణతోపాటు వాటి తయారీ విధానాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి

హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చి...అండాలు సేకరించి

'ఒయాసిస్ ఫెర్టిలిటీ' మేనేజర్ల అరెస్టు



మలక్‌పేట/బంజారాహిల్స్: అండాల దానం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న గడ్డిఅన్నారంలోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌పై మలక్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. సెంటర్ మేనేజర్ పసల ఆనంద్‌రాజ్(36), అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ షేక్ సుభానీ(41)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బేగంపేట కేంద్రంగా పశ్చిమ బెంగాల్, యూపీ, బీహార్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన 12 మంది మహిళలను ఏజెంట్ల ద్వారా నగరానికి రప్పించారు. బేగంపేటలోని 'అమీ నీతా బాలికల హాస్టల్'లో ఉంచి ఎలాంటి వైద్య పరీక్షలు లేకుండానే వారికి హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చి.. గడ్డిఅన్నారంలోని బ్రాంచ్ ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో అండాలను సేకరిస్తున్నట్లు విచారణలో తేలింది.

ఈ క్రమంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ కుందూరు వెంకట్‌రెడ్డి ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్ పసల ఆనంద్‌రాజ్(36), అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ షేక్ సుభానీ(41)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సెంటర్ డైరెక్టర్ డాక్టర్ దుర్గారావు, ఏజెంట్లు అమిత్ శర్మ, నిఖత్ పర్వీన్, దీపిక పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. అలాగే బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్ నాగేశ్వర్‌రావు(41)ను శనివారం జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.

ఆర్థికంగా వెనకబడిన యువతులకు డబ్బులు ఆశ జూపి వారివద్ద నుంచి అండాలు సేకరిస్తున్న వ్యవహారంపై నగరవ్యాప్తంగా జిల్లా వైద్యశాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో భాగంగా జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో సైతం అండాల సేకరణ జరిగిందని తేలింది.

ఈ వ్యవహారంలో సంస్థ నిర్వాహకురాలు డా.దుర్గ సహా పలువురిపై కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో సంస్థ మేనేజర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అనితీ అంతం - మా పంతం



అతను లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదు

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ మృణాల్ ఠాకూర్. తెలుగులోనూ ప్రేక్షకులను అలరించింది. సీతారామం సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత తెలుగుల , ఓ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగుతో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది మృణాల్. కాగా గతంలో మృణాల్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్‌లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. రణ్‌వీర్ సింగ్‌ను తన లక్కీ చార్మ్‌గా అభివర్ణించిన మృణాల్.. ప్రస్తుతం తాను నటిగా ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఒకరకంగా ఆయనే కారణమని చెప్పుకొచ్చారు. కెరీర్ ప్రారంభంలో రణ్‌వీర్‌తో కలిసి ఓ హెయిర్ బ్రాండ్ కమర్షియల్ యాడ్‌లో నటించినట్లు గుర్తు చేసుకున్నారు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్‌లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. రణ్‌వీర్ సింగ్‌ను తన లక్కీ చార్మ్‌గా అభివర్ణించిన మృణాల్.. ప్రస్తుతం తాను నటిగా ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఒకరకంగా ఆయనే కారణమని చెప్పుకొచ్చారు. కెరీర్ ప్రారంభంలో రణ్‌వీర్‌తో కలిసి ఓ హెయిర్ బ్రాండ్ కమర్షియల్ యాడ్‌లో నటించినట్లు గుర్తు చేసుకున్నారు.ఆ ప్రకటన ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని, ఆ తర్వాత సినీ నిర్మాతలు తనను గుర్తించి సినిమా అవకాశాలు ఇవ్వడం మొదలుపెట్టారని వెల్లడించారు. అంతేకాకుండా రణ్‌వీర్ సింగ్ వ్యక్తిత్వంపై కూడా మృణాల్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఎంతో పాజిటివ్‌గా ఉంటారని, తన పనిపై అపారమైన అంకితభావం చూపిస్తారని అన్నారు. ప్రస్తుతం రణ్‌వీర్ అందుకుంటున్న విజయాల వెనుక ఆయన కష్టం, పట్టుదల ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఆ ప్రకటన ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని, ఆ తర్వాత సినీ నిర్మాతలు తనను గుర్తించి సినిమా అవకాశాలు ఇవ్వడం మొదలుపెట్టారని వెల్లడించారు. అంతేకాకుండా రణ్‌వీర్ సింగ్ వ్యక్తిత్వంపై కూడా మృణాల్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఎంతో పాజిటివ్‌గా ఉంటారని, తన పనిపై అపారమైన అంకితభావం చూపిస్తారని అన్నారు. ప్రస్తుతం రణ్‌వీర్ అందుకుంటున్న విజయాల వెనుక ఆయన కష్టం, పట్టుదల ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఇక రణ్‌వీర్ నటించిన 'ధురంధర్ 2' సినిమా గురించి మాట్లాడుతూ ఆయన నటనను ప్రత్యేకంగా ప్రశంసించారు. సినిమా చూస్తున్నంతసేపు తనకు రణ్‌వీర్ సింగ్ కనిపించలేదని, కేవలం హమ్జా అనే పాత్ర మాత్రమే కనిపించిందని అన్నారు.



రామాయణ' షూటింగ్‌లో ఆ సంఘటన.. కన్నీళ్లు పెట్టుకున్న సాయి పల్లవి

రామాయణం ' సినిమా అద్భుతంగా ఆడుతోంది. దీపావళి కానుకగా నవంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం కేవలం ఎనిమిది రోజుల్లోనే 1000 కోట్ల మార్కును దాటింది. ట్రెండ్ చూస్తుంటే ఈ సినిమా ఖచ్చితంగా 2000 కోట్ల మార్కును దాటుతుందని అంటున్నారు. రాముడిగా రణ్ బీర్ , సీతమ్మ పాత్రలో సాయి పల్లవిల నటన, విజువల్ ఎఫెక్ట్స్, అన్నిటికీ మించి రావణాసురుడి పాత్రలో యశ్ నటన రామాయణ సినిమాను బ్లాక్ బస్టర్ గా నిలిపాయి. అయితే సీతమ్మ పాత్రలో సాయ పల్లవి నటనకు కూడా విమర్శకుల ప్రశంసలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన సాయి పల్లవి సీతమ్మ పాత్రను ఎంతో అంకితభావంతో చేశానని చెప్పుకొచ్చారు. ఇదే క్రమంలో షూటింగ్ సమయంలో తాను కన్నీళ్లు పెట్టుకున్న ఒక సంఘటనను కూడా ఆమె గుర్తుచేసుకుంది. ' రామాయణం సినిమా సెట్ లో నా డైలాగ్ కోచ్ చేసిన పనికి నేను ఆశ్చర్యపోయాను. ఆమె వచ్చి జూ పూజించే ఓ పాత్రలో నన్ను చూసినప్పుడు బాగా ఎమోషనల్ అయింది. ఎదుట ఉన్నది ఆ పాత్రలో నటించిన నేనటన తర్వాత తనకు కన్నీళ్లు ఆగలేదని సాయిపల్లవి పేర్కొంది. "మీరు అసలు ఏం చేస్తున్నారు?' అని అడిగాను. ఆ క్షణమే ఆ పాత్ర ఎంతోమంది మనసులకు హత్తుకుంటుందని నాకు అర్థమైంది. ఇంతటి ప్రేమను పొందడం నా అదృష్టం' అని సాయిపల్లవి ఎమోషనల్ అయ్యింది.రవి దూబే, రణబీర్ కపూర్‌లతో కలిసి 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, సాయి పల్లవి సీతామాత పాత్ర పోషించడం గురించి మాట్లాడింది. 'నేను ఏ పాత్ర చేసినా, ఆ పాత్రకు నేను ఏమి ఇవ్వగలనో ఆలోచిస్తాను. కానీ సీతామాత వంటి పాత్ర పోషించడం ద్వారా నేను ఏమి పొందగలను? దీని నుండి నాకు ఎలాంటి జ్ఞానం లభిస్తుంది? అని ఆలోచించాను.ఈ సినిమా చేసే టప్పుడు చాలా అంకిత భావంతో, పారదర్శకంగా ఉండాలనుకున్నాను. నేను సీతామాతకు ప్రార్థన చేసి ముందుకు సాగాను' అని సాయి పల్లవి పేర్కొంది. నితేష్ తివారీ తెరకెక్కించిన రామాయణ సినిమాలో చాలా మంది స్టార్స్ నటించారు. సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారిచెప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ సంయుక్తంగా ఈ సినిమాకు స్వరాలను సమకూర్చారు.

అల్లు అర్జున్- లోకేశ్ కనగరాజ్ సినిమా టైటిల్ అద్దిరిపోయిందిగా.



స్టో రీ ఏంటంటే?పుష్ప, పుష్ప 2 సినిమాలతో అల్లు అర్జున్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ప్రస్తుతం ఐకాన్ స్టార్ తో సినిమాలు చేసేందుకు స్టార్ దర్శకులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు బన్నీ. రాకా పేరుతో తెరకెక్కుతోన్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ లో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ సంస్థ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లోనే బిజి బిజీగా ఉంటున్నారు బన్నీ. కాగా రాకా తర్వాత కోలీవుడ్ కే చెందిన స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్ లోనే మరో మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన 2026 జనవరిలోనే వచ్చింది. అయితే సినిమా షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. కానీ సినిమా బ్యాక్‌గ్రౌండ్ వర్క్ బాగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో, సినిమా టైటిల్, జానర్‌కు సంబంధించిన సమాచారం ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.అల్లు అర్జున్- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'ఏఏ 23' (వర్కింగ్ టైటిల్) సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు లోకేష్ కనగరాజ్. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారట. కాగా ఈ సినిమా గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపొందనుందని, ఈ చిత్రానికి 'గ్యాంగ్ స్టార్' అనే టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నారని సమాచారం. అల్లు అర్జున్ రేంజ్ కు తగ్గట్టుగానే ఈ సినిమాలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని, ఇందుకోసం బన్నీ సరికొత్తగా మేకోవర్ కానున్నారని టాక్. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించనున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్ డేట్‌లు విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు.



చంద్రయాన్ సినిమా రివ్యూ.. వేణు ఉడుగుల చేసిన ప్రయోగం మెప్పించిందా..?

మంచిర్యాల దగ్గర్లోని మందమర్రి గ్రామంలో ఉండే నలుగురు కుర్రాళ్ల చుట్టూ ఈ స్టోరీ తిరుగుతుంది. వీళ్లకు చదువు, టెక్నాలజీ గురించి పెద్దగా ఏమీ తెలియదు కానీ, ఎలాగైనా సరే జాబిల్లి పైకి వెళ్లాలని ఒక పెద్ద టార్గెట్ పెట్టుకుంటారు. అందుకోసం తమకు తెలిసిన విచిత్రమైన ఐడియాలతో ఏకంగా ఒక రాకెట్ తయారు చేసే పనిలో పడతారు. ఇళ్లలో ఉండే ప్రెజర్ కుక్కర్లు, మోటార్ సైకిల్ టైర్లు లాంటివి వాడి వీళ్లు చేసే ప్రయోగాలు చూసి ఊరి జనాలు పిచ్చోళ్లు అనుకుని నవ్వుకుంటారు. చుట్టుపక్కల వాళ్లు విమర్శిస్తున్నా పట్టించుకోకుండా ఈ నలుగురు పడ్డ కష్టాలు ఏంటి? ఇంతకీ వీళ్ల మూన్ మిషన్ సక్సెస్ అయిందా లేదా? అనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాల్సిందే.కథనం:ఒక మారుమూల పల్లెటూరి కుర్రాళ్లు ఏకంగా స్పేస్‌లోకి వెళ్లాలని కలలు కనడం, దాన్ని ఒక ఫన్ వేలో చెప్పాలనుకున్న పాయింట్ వినడానికి చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. దర్శకుడు శ్రీనాథ్ చంద్రశేఖర్ తీసుకున్న ఈ బేసిక్ ఐడియాకు కచ్చితంగా మంచి మార్కులు వేయొచ్చు. కానీ ఈ సింగిల్ పాయింట్‌ను పట్టుకుని రెండు గంటలకు పైగా ప్రేక్షకుడిని కూర్చోబెట్టడంలో ఆయన తడబాటు స్పష్టంగా కనిపిస్తుంది. ఫస్ట్ హాఫ్ అంతా ఆ కుర్రాళ్ల అమాయకత్వం, రాకెట్ కోసం వాళ్లు చేసే పిచ్చి పిచ్చి పనులతో సరదాగా టైమ్ పాస్ అయిపోతుంది. ఊరి జనాలు వీళ్లను చూసి సెటైర్లు వేయడం, వీళ్లు దాన్ని సీరియస్ గా తీసుకుని చేసే తంటాలు భలే నవ్విస్తాయి.కానీ అసలు సమస్య అంతా సెకండ్ హాఫ్‌లోనే స్టార్ట్ అవుతుంది. ఫస్ట్ హాఫ్‌లో ఉన్న ఆ జోష్ నెమ్మదిగా తగ్గిపోయి, సీన్లు బాగా సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. ఒక దశలో కథ ముందుకు వెళ్లక రిపీటెడ్‌గా అనిపిస్తుంది. ఫీలింగ్ కలిగించారు.టెక్నికల్ టీం:హర్ష ప్రవీణ్ ఇచ్చిన మ్యూజిక్ సినిమా మూడ్‌కు తగ్గట్టుగా ఓకే అనిపిస్తుంది. శ్రీనివాస బి కెమెరా వర్క్ మందమర్రి గ్రామాన్ని, అక్కడి పచ్చదనాన్ని చాలా రియలిస్టిక్‌గా ఫ్రేమ్స్‌లో బంధించింది. పుల్లారావు దాసరి ఎడిటింగ్ వర్క్ మీద ఇంకాస్త ఫోకస్ పెట్టి సెకండ్ హాఫ్‌లో కొన్ని సీన్లకు కత్తెర వేసుంటే సినిమా మరింత గ్రిప్పింగ్‌గా ఉండేది. సింబా స్క్రీన్ స్టోరీస్ వాళ్లు కథకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టి క్వాలిటీ ఔట్ పుట్ ఇచ్చారు.



మాయలేడి సినిమా రివ్యూ.. కన్ఫ్యూజింగ్ స్టోరీ మెప్పించిందా లేదా..?

మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించే మాస్టర్ క్రిష్ (రాకేష్ వర్రె). అతనికి ఎదుటివారికి సాయం చేసే గుణం ఉన్న ఆశా (మధుమిత సర్కార్) పరిచయం అవుతుంది. ఆమె మంచితనం చూసి ఫ్లాట్ అయిపోయిన హీరో, మెల్లిగా ఆమెతో ప్రేమలో పడతాడు. తీరా ఆమెకు దగ్గరయ్యాక క్రిష్‌కు ఓ షాకింగ్ నిజం తెలుస్తుంది. తనతో ఉన్నది సాఫ్ట్ క్యారెక్టర్ ఆశా కాదని, మాస్ అండ్ రఫ్ ఆటిట్యూడ్ ఉన్న ఆమె కవల స్టోరీ ఎలాంటి మలుపులు తీసుకుంది అనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాల్సిందే.కథనం:ఈ కథ వినగానే మనకు వెంటనే విక్రమ్ బ్లాక్ బస్టర్ 'అపరిచితుడు' సినిమా గుర్తుకు రావడం ఖాయం. ఒక రకంగా చెప్పాలంటే దానికి ఇది ఫీమేల్ వెర్షన్ అని అనుకోవచ్చు. అపరిచితుడు, చంద్రముఖి లాంటి హిట్ సినిమాల స్ఫూర్తితో దర్శకుడు ప్రిశంకర్ ఈ స్టోరీ లైన్ రాసుకున్నాడు. ఒక సీరియస్ పాయింట్‌కు కామెడీని జోడించి చెప్పడంలో డైరెక్టర్ ఉంటుంది. చిన్నతనంలో జరిగిన ఓ ఘోర ప్రమాదంలో తల్లిదండ్రులు చనిపోవడం, ఆ డిప్రెషన్ నుంచి హీరోయిన్‌లో 'మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్' రావడం.. తనను ఇబ్బంది పెట్టిన వాళ్లపై ఆ రెండో క్యారెక్టర్ (రూప) ఇస్తాయి. కమెడియన్ సత్యతో ఫస్ట్ హాఫ్‌లో నవ్వించిన డైరెక్టర్, సెకండ్ హాఫ్‌ను మాత్రం కాస్త సీరియస్‌గా, స్లోగా నడిపించి కాస్త బోర్ కొట్టించాడు. ఇంకొన్ని బలమైన మలుపులు రాసుకుని ఉంటే ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మరో స్థాయిలో ఉండేది. అయినా సరే 'మాయలేడి' అనే పేరుకు మాత్రం స్క్రీన్ ప్లే పక్కాగా న్యాయం చేసింది.నటీనటులు:గత చిత్రాల్లో సీరియస్ రోల్స్ చేసిన రాకేష్ వర్రె, ఈ సినిమాలో ఒక రొమాంటిక్ బాయ్ లాగా తన లుక్, యాక్టింగ్ పూర్తిగా మార్చేశాడు. ఎమోషనల్ సీన్స్‌తో పాటు ముఖ్యంగా క్లైమాక్స్‌లో అతని నటన ఆకట్టుకుంటుంది. ఇక హీరోయిన్ మధుమిత సర్కార్ స్టిట్ పర్సనాలిటీ ఉన్న యువతిగా తన టాలెంట్ ఏంటో నిరూపించుకుంది. గ్లామర్‌గా కనిపిస్తూనే రెండు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో జీవించేసింది. హాస్య నటుడు సత్య తనదైన పంచులతో నవ్వించాడు. తండ్రి పాత్రలో సురేష్ డీసెంట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వగా, హీరోయిన్ బాగోగులు చూసుకునే డాక్టర్ క్యారెక్టర్‌లో సీనియర్ నటి ఇంద్రజ తన అనుభవంతో మెప్పించింది. మిగిలిన సపోర్టింగ్ క్యాస్ట్ అంతా కథకు తగ్గట్లుగా నటించారు



ఓటీటీలో రీసెంట్ సూపర్ హిట్ 'గరివిడి లక్ష్మి

ఈ ఏడాది దసరాకు చాలా సినిమాలే వచ్చాయి. రజనీకాంత్ జైలర్ 2, విజయ్ దేవరకొండ రణబాలి వంటి పెద్ద సినిమాలతో పాటు అనుపమా పరమేశ్వరన్ క్రేజీ కల్యాణం, ఆనంది గరివిడి లక్ష్మి వంటి సినిమాలు కూడా ఆడియెన్స్ ను అలరించాయి. అయితే వీటిలో గరివిడి లక్ష్మి అందరి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథకు ప్రాణం పోసిన దిగ్గజ కళాకారిణి రెడ్డి విజయలక్ష్మి (గరివిడి లక్ష్మి) జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తెలుగమ్మాయి ఆనంది లీడ్ రోల్ లో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా దసరా కానుకగా రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. జైలర్ 2, రణబాలి వంటి స్టార్ హీరోల సినిమాలను తట్టుకుని మరీ మంచి కలెక్షన్లు రాబట్టింది. గౌరి నాయుడు జమ్ము తెరకెక్కించిన గరివిడి లక్ష్మి సినిమాలో ఆనంది టైటిల్ రోల్ పాత్రలో అద్భుతంఆ నటించింది. అలాగే ఆమెతల్లి పాత్రలో సీనియర్ హీరోయిన్ రాశి తన యాక్టింగ్ తో మెప్పించారు. వీరితో పాటు వీకే నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గరివిడి లక్ష్మి ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224